1

నవతెలంగాణ

నల్లగొండ

సోమవారం | ఏప్రిల్ 07, 2025 | www.navatelangana.com

సాగర్ ఎర్త్ డ్యాం వద్ద అగ్నిప్రమాదం



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యాం సమీపంలో మరోసారి అగ్ని ప్రమాదం ఆదివారం చోటుచేసుకుంది. నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌కు అతి సమీపంలో ఎడమవైపు ఎర్త్ డ్యాం వద్ద ఆదివారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మంటలు చెలరేగి హిల్ కాలనీ వైపు 300 మీటర్ల మేరకు తగలబడింది. ఈ అగ్ని ప్రమాదంలో ఎర్త్ డ్యాంకు సంబంధించిన విద్యుత్ వైర్లు, సీసీ కెమెరాల కేబుల్లు కాలిపోయాయి. సమాచారం అందుకున్న డ్యాం భద్రత అధికారులు శ్రీనివాసరావు, నాయుడు, స్థానిక ఎస్సై సంపత్ గౌడ్ జెన్కో ఫైర్ ఇంజన్ ను రప్పించి మంటలను ఆర్పించారు. పక్కనే రహదారి ఉండటంతో అక్కడి నుండి అగ్గి రవ్వలు ఎగిరిపడి ఎర్త్ డ్యాం పక్కనే ఉన్న ఎండు గడ్డి పై పడటంతో మంటలు చెలరేగినట్లుగా తెలుస్తుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమీపంలో తరచుగా అగ్ని ప్రమాదాలు ఏర్పడడం కిలోమీటర్లకు మేరకు అగ్నికి ఆహుతి అవడం లక్షల రూపాయలలో విద్యుత్,సీసీ కెమెరా కేబుళ్లు మంటలకు ఆహుతి అవడం సాధారణమైపోయింది. ఇటువంటి ప్రమాదాలు ఈ రెండు నెలల్లోనే మూడుసార్లు సంభవించాయి.

ఎంజీ యూనివర్సిటీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎంజీ విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలు జరుపుకొని ఈ సందర్భంగా తదనంతరం సైన్స్ కళాశాలలోని గార్డెన్ లో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ చేశారు. ఎన్ఎస్-ఎస్ యూనిట్-4 స్పెషల్ క్యాంప్‌లో భాగంగా సామగ్రిని తెచ్చి రిజిస్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ స్పెషల్ క్యాంప్‌ను రిజిస్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ పీఆరీఓ. అల్వాల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, ఎన్ఎస్ఎస్ చైర్మెన్ డాక్టర్ కె.ప్రేమ్‌సాగర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బొడ్డు వీరస్వామి, డాక్టర్ రామచంద్రు సుధాకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రణదివే స్ఫూర్తితో

సామాజిక న్యాయ సాధన కోసం పోరాడుదాం



- బీటీ రణదేవ్ వర్ధంతి సభలో డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ పోరాడుతున్నదని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బీటి రణదివ్ 35 వర్ధంతి సందర్భంగా సివిల్ సప్లై గోదాం వద్ద ఆదివారం రణదివ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ఉద్యమ నాయకుడుగా, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడిగా బీటీ రణధీవ్ కార్మికుల కోసం అనేక ఉద్యమాలు చేశారని కొనియాడారు. కార్మికులు ఐక్యంగా ఉండి సంఘంగా ఏర్పాటు చేసుకొని తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఎనిమిది గంటల పని దినం, శ్రమకు తగ్గ వేతనం, 50 కేజీల బరువు, కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకు రావడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. కార్మికుల కోసమే సిఐటియు పనిచేస్తుందని కార్మికులందరూ సిఐటియూ కు అండగా నిలవాలని కోరారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలని కోరారు. బీటి రణదివ్ ఆశయ సాధన కోసం కార్మికులు ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్రన్ సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి బాణాల అంజన్ రావు బాలయ్య, కోల వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, మట్టయ్య, అంజయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

క్లాక్‌టవర్: సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు బీటీ రణదివే స్ఫూర్తితో సామాజిక న్యాయ సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సీఐటీయూ నల్గొండ పట్టణ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్‌లో రణదివే 35 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు అమరవీరుల స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించడం కోసం ఏప్రిల్ నెలలో ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. కార్మిక వర్గాన్ని కులాల పేరుతో, మతాల పేరుతో చీల్చి కార్పొరేట్ శక్తులు తమ దోపిడీ కొనసాగిస్తున్నాయని తెలిపారు. సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్‌లో భాగంగా 9వ తేదీ సామాజిక న్యాయ సంఘీభావనిధి వసూలు, 10వ విమల రణదేవి జయంతి, 11న మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతి, 13వ తేదీ బైక్ ర్యాలీ, 14న డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ వారోత్సవాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం భిక్షం, సీఐటీయూ పట్టణ నాయకులు అవుట రవీందర్, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, కోట్ల అశోక్‌రెడ్డి, పల్లె నగేష్, పాక లింగయ్య, గంజి నాగరాజు, పందుల లింగయ్య, అవురేష్ మారయ్య, వేముల వెంకన్న, దాసోజు ప్రభుచారి, సీత వెంకటయ్య, గడగోజు శ్రీనివాసచారి, ఆవుల శ్రీను, వీరయ్య, మల్లి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ: కార్మిక వర్గానికి స్ఫూర్తి సీఐటీయూ వ్యవస్థాపకులు కామ్రేడ్ బీటి రణదేవే అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద బీటి రణధేవే 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్మిక లోకం రణదేవే ను స్ఫూర్తిగా తీసుకొని తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నక్క నరసింహ,మండల కమిటీ సభ్యులు ఊరు పక్క లింగయ్యరైతు సంఘం మండల అధ్యక్షులు కొట్టం యాదయ్య,పంపు ముత్తమ్మ,గ్యార దుర్గమ్మ, ఏరుకొండ రాఘవేంద్ర,ఆయిల్ కృష్ణయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూర్: సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రణదేవే స్ఫూర్తితో సామాజిక న్యాయ సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ్య కోరారు.ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డులో రణదివే 35వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ధనుంజయ్య పూలమాలలేసి నివాళులర్పించారు.సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్‌లో భాగంగా ఫ్లకార్డులతో నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, ఎం.వెంకటేశం, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య, జిల్లపల్లి సైదులు, కొంక భిక్షం, కొంక రాములు, సాయం సత్యనారి, సాయం శేఖర్, కొరిమి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బీటీ రుణదేవే స్ఫూర్తితో సామాజిక న్యాయ సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ మునుగోడు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో రణదివే 35 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, వేముల లింగస్వామి, యాట రాజు, యాసరాణి వంశీ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : బీటీ రణదీవే స్ఫూర్తితో సామాజిక న్యాయ సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న పిలుపునిచ్చారు.సీఐటీయూ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో రణదివే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గీతకార్మిక సంఘం జిల్లా నాయకులు కొప్పు శ్రవణ్,ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు ఆమనగంటి ఐలయ్య, అర్ధం శ్రీనివాస్,గోపినాథ్, మహమూద్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



రైతు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతుందని తెలిపారు. రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు మద్దతు ధరను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాల వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. గత బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో సామాన్యులకు నిరుపేదలకు ఎలాంటి పథకాలను అందించకుండా కాలయాపన చేయడంతో పాటు అనేక రంగాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకత సత్యం ప్యాక్స్ డైరెక్టర్ విరిగినేని అంజయ్య కొండ శ్రీనివాస్ రెడ్డి ఉన్న చిన్న వీరయ్య పిఏసిఎస్ డైరెక్టర్ గడ్డం గోవింద్ రెడ్డి నందికొండ ముట్టారెడ్డి సురుగురు శ్రీనివాస్ రెడ్డి ఉన్నం ఈశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి



- ఉచిత వైద్య శిబిరంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను, పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదలకు మెరుగైన వైద్యం అందినప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను, పాలడుగు నాగార్జున అన్నారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని వినోబా నగర్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించారని ఆ రాజ్యాంగమే నేడు అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తుందని గుర్తు చేశారు. సమాజంలో పేదలు అనేక రుగ్మతులతో ఇబ్బందులు పడుతున్నారని పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించి వారిని ఆదుకోవాలని వైద్యులను సూచించారు. జై భీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతోమంది పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా వారికి ఉచిత వైద్య సేవలు అందించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, సామాజికవేత్త డాక్టర్ జె రాజు, మూడవత్ రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రేమిడాల పరశురాములు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జనమైత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దైదసత్యం జై భీమ్ యూత్ అధ్యక్షులు గోలి సందీప్ రిటైర్డ్ సూపర్డెంట్ కోడిరెక్క మట్టయ్య, ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు మాడుగుల శ్రీనివాస్ డాక్టర్లు ఈసం జానకి రాములు కోడి రెక్క వసంత డాక్టర్ పొలిశెట్టి మమత డాక్టర్ బాలాజీ డాక్టర్ నాగు డాక్టర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలంలోని చెరువుగట్టు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మల్లికార్జున్‌రెడ్డి, చెరువుగట్టు గ్రామ మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామస్తులతో కలిసి ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి పండుగలు గ్రామీణ సమాజంలో భక్తి, ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణమహోత్సవానికి మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పుల్లెంల వెంకట్, మహేష్,భక్తులు పాల్గొన్నారు.నార్కట్‌పల్లి పట్టణంలోనీ 4 వార్డ్‌లో గల రాములవారి గుడి వద్ద జరిగిన సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి పుల్లెంల అచ్చాలు గౌడ్ పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెరిపోతుల భరత్ ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుళ్ళ సంపత్, మాదాసు నరేష్, యనమల కిరణ్,చింతపల్లి బయన్న, పెరుమాళ్ళ రవి, దాసరి యాదయ్య, దాసరి నరేందర్, కట్ట కిరణ్, బాజ హేమంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశం దంపతుల ప్రత్యేకపూజలు

పట్టణ కేంద్రంలోని వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరిగిన సీతా రామచంద్రస్వామి కల్యాణమహోత్సవంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు. రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని, అబద్ధం ఆడలేదన్నారు. శ్రీసీతారాముల దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలన్నారు.ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్యయాదవ్,మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, రాధారపు విజయలక్ష్మి, పుల్లెంల అచ్చాలు, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సంపత్ పాల్గొన్నారు.

కేతేపల్లి: సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్ అన్నారు. మండలంలోని బండపాలెం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారామచంద్ర స్వామి ఆలయచైర్మెన్ మారం భిక్షంరెడ్డి ,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, దైద రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని భీమవరం గ్రామంలో ఆదివారం శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన వేడుకల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకటరెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అన్నదానం నిర్వహించారు.పురోహితులు నందిగామ అరవింద శాస్త్రి ,నందిగామ సీతారామశాస్త్రి స్వామి వార్ల కల్యాణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ బడుగుల నరేందర్‌యాదవ్, మాజీ ఎంపీపీ పేరుమల్ల శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు నోములరామకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంపసాటి కృష్ణయ్య, చిమ్ముట కిష్టయ్య, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, గొల్ల అనిల్, కంపసాటి శ్రవణ్, అర్వ కిరణ్, ఆవుదొడ్డి ప్రవీణ్, గడ్డం నరేష్, జిల్లాల యాదగిరి పాల్గొన్నారు.

చండూరు: శ్రీరామనవమి సందర్భంగా స్థానిక సీతారామచంద్రస్వామి , ఆంజనేయస్వామి లకినేనిగూడెం శ్రీ రాములవారి దేవాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ కల్యాణోత్సవానికి కుంభం వంశస్తులు,మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, మాజీ వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, లకినేనిగూడెం ఆలయవ్యవస్థాపకులు బొక్క బీంరెడ్డి మంజుల దంపతులు హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.దేవస్థాన అభివృద్ధికి రూ.1,10,000 ప్రకటించారు. పలు దేవాలయాల వద్ద అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, నల్లగంటి మల్లేష్, ఆలయ కమిటీ చైర్మెన్ సామ యాదవరెడ్డి, మాజీ చైర్మెన్ చిలుకూరి శేఖర్‌రెడ్డి, సామవెంకట్‌రెడ్డి, కళ్ళెం సురేందర్‌రెడ్డి, నల్ల కృష్ణయ్య కారింగు శ్రీనివాసులు, చొప్పరి లింగయ్య, నల్ల యాదయ్య, పాశం వెంకట్‌రెడ్డి, సింగపురం సంజీవరెడ్డి, కారింగు రాజు, కాసాల మాధవరెడ్డి, కారింగు సాయి, పాశం నర్సిరెడ్డి, చొప్పరి నర్సింహ, కళ్ళెం సైదుల్ రెడ్డి, చొప్పరి యాదయ్య కారింగు చంద్రశేఖర్, జక్కలి నరేష్, సామ ప్రవీణ్‌రెడ్డి, యాస అమరేందర్‌రెడ్డి, పాశం శివారెడ్డి, సామరాంరెడ్డి, కారింగు వినయ్, పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణ కేంద్రంలోని వివిధ దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించారు. స్థానిక శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కడపర్తి రోడ్డులోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణమహోత్సవంలో మున్సిపల్ చైర్మెన్ రజిత శ్రీనివాస్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంక్ ఏరియాలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కల్యాణవేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ సీతారామ కళ్యాణం వేడుకల్లో వాసవి కపుల్స్ క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకల్లో ఆయా ఆలయాల చైర్మెన్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా గ్రామ గ్రామాన వాడవాడనా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. స్థానిక గీతా మందిర్లో నేతాజీ కూరగాయల మార్కెట్లో, పెద్ద బజార్లో రామాలయంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. నేతాజీ కూరగాయల మార్కెట్లో శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు అన్నదానం, చల్లని పానీయాలు ముస్లిం సోదరులు పంపిణీ చేసి ఐక్యమత్యాన్ని చాటిచెప్పారు. రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ సీతారాముల విగ్రహాలను ప్రకాష్ నగర్, గణేష్ నగర్ లో భారీగా ఊరేగింపు చేపట్టారు. ఆలయ అర్చకులు అజయ్ త్రిపాఠి, అజయ్ పాటక్ ల ఆధ్వర్యంలో కళ్యాణ ఉత్సవాలు కనుల పండగ జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య, పురుషోత్తం ఒంగోలు వెంకటేశ్వర్లు,జానకి రాముడు, విక్రం, వాసు, అంజిబాబు, పద్మ, అరుణ,భాగ్యలక్ష్మి, సీత, శ్రీలత, శారద, కళ్యాణి, భవాని, సుకన్య, రామదేవి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : శ్రీరామనవమినీ పురస్కరించుకొని ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలను భజన వాయిద్యాలతో వేదమంత్రాలు చదువుతూ రాములోరి కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణ వేడుకల్లో పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రజలు రాములోరి కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, జిల్లా పార్లమెంట్ కన్వీనర్ సిరాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి,అర్చకులు గణపతి శర్మసదాశివశర్మ, జయప్రకాష్‌శర్మ, పసునూరి యుగేందర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, ఎస్సై రామ్మూర్తి, మాడుగుల యాదగిరి, నీల లక్ష్మయ్య, బుచ్చిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, చందా ధనుంజయ, బొడ్డుపల్లి శంకర్, బూడిద వెంకటయ్య నూతన గంటి ఈశ్వర్, రావుల సత్యనారాయణ, గంధం సురేష్, మంగ్యా నాయక్ పాల్గొన్నారు.

చింతపల్లి: ఆదివారం చింతపల్లి మండలంలో అన్ని గ్రామాలలోని రామాలయాలలో, శివాలయం లో ఘనంగా శ్రీరామనవమి సందర్భంగా సీతారామా కల్యాణం ఘనంగా నిర్వహించారు. కుర్మేడు గ్రామంలో శివాలయంలో ఘనంగా సీతారామ కళ్యాణం నిర్వహించారు. సీత తరుపున మాజీ ఎంపీటీసీ కుంభం. శ్వేత శ్రీశైలం గౌడ్, రామస్వామి తరుపున నాదిరి. శ్రీశైలం దంపతులు పాల్గొని కనులపండుగగా కళ్యాణం పండుగ వాతావరణం నెలకొంది. కళ్యాణం అనంతరం కుంభం. రాము గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారిలో మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, నాదిరి శ్రీశైలం, సోమప్ప, మాల మహానాడు మండల కన్వీనర్ గాదరి జంగయ్య, ఎమ్మార్పీఎస్ ప్రచార కమిటీ అధ్యక్షులు కురుమేటి వెంకటరమణ, అన్నదాత కుంభం రాము గౌడ్, కుంభం శ్రీశైలం గౌడ్, పుల్లెంల రవి, ఇంద్రకంటి. మహేష్, గౌని శ్రీకాంత్, శివ, రాజేష్ భజన పరులు గౌని శేఖర్,బృందం తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాయంకాలం గ్రామంలోని అన్ని వార్డులలో సీతారామస్వామి పల్లకిలో భక్తులు ఊరేగింపు చేస్తూ పాటలతో కోలాటంతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ సర్పంచ్ లు కురుమేటి బజారు, జంగయ్య, నాదిరి రమేష్, పొగాకు సోమప్ప, కేతావత్ కిషన్ నాయక్, రూప్ల నాయక్, గోరటి సాలయ్య, భజన బృందం భక్తులు తండోపతండాలుగా పాల్గొన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధి ఆలయంలో ఎంతోమంది భక్తులు నడుమ స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సాయిబాబా ట్రస్ట్ ఆలయ చైర్మన్ మంచి కంటి ధనంజయ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ విధంగా చేయడం ఎంతో సంతోషకరమని ఆ దేవదేవుని ఆశీస్సులు అందరికి ఉండాలని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పల్లకిలో ఊరేగింపుగా స్వామివారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

సీతారామచంద్రస్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు అన్నారు. చింతపల్లి మండలం గొల్లపల్లి మరియు విరాట్ నగర్ కాలనీలో జరిగిన సీతా రామచంద్ర స్వామి కల్యాణ వేడుకలో కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల విశ్వనాథం, మాజీ ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్,దెంది వినోదమ్మ జంగిరెడ్డి,దెంది వెంకట్ రెడ్డి, దెంది సుభాష్ రెడ్డి, దెంది శ్రీనాథ్ రెడ్డి, బొజ్జ లావణ్య పురుషోత్తం రెడ్డి,దెంది జనార్ధన్ రెడ్డి, బొజ్జ చంద్రరెడ్డి,బొజ్జ శ్రీనివాస్ రెడ్డి,ఆకుతోట శేఖర్, మునుకుంట్ల కిష్టారెడ్డి, అనంతుల శ్రీకాంత్, కాసాని శ్రీకాంత్, అనంతుల మహేష్,అనంతుల కాటమయ్య,వరికుప్పల శివ,నక్కనమోని శ్రీను, అనంతుల రాములు,దార్ల రవి,దార్ల లింగ బ్రహ్మం, సంకోజు సుధాకర్, సంకోజు శ్యామ్, దార్ల వీరబ్రహ్మం, దార్ల పెద్ద నర్సింహ, సంకోజు ఈశ్వరయ్య, అలువాల నరేష్, వాకిటి జంగయ్య, అనంతుల శివ మల్లేష్,గొల్లపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే..మండలంలోని తీదేడు (వెంకటంపేట)గ్రామంలో శ్రీ సీతారమచంద్ర స్వామి ఆలయంలో ఈరోజు శ్రీ సీతారమచంద్ర స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాయితి జితేందర్ రెడ్డి కవిత, సోనాగంటి కృష్ణామా చారి నాగమణి, కొరివి యాదగిరి శ్రీదేవి, దాసరి శ్రీనివాస్ యాదవ్ నిర్మల, ఐతమోని మల్లయ్య కాయితి కృష్ణా రెడ్డి, సోనాగంటి కొండల్, గుసమోని శ్రీనివాస్, మునగాల రవి,మొరుపోజు రాజు, సోనాగంటి శివ, మొరుపోజు కేశవ చారి,మునగాల అశోక్, ఐతమోని వెంకటయ్య పాల్గొన్నారు.

అనంత విశ్వంలో సుమధుర నామం శ్రీరామ నామమని మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. గొడుకొండ్ల గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. శ్రీరామచంద్రుడి కృపా కటాక్షాలు అందరి కుటుంబాలపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండూరి శ్రీనివాస్, బదేపల్లి నిరంజన్ గౌడ్, నరసింహ, పోచయ్య, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో ఆదివారం నాడు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని పలు దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. హిల్ కాలనీ లోని కెనాల్స్ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో సత్యనారాయణ స్వామి దేవాలయంలో, పైలాన్ కాలనీలోని కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు.

పెద్దఅడిశర్లపల్లి: శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాలలో గల రామాలయాలు భక్తుల సంకీర్తనల,భజనలతో జయజయరామా జగదభిరామ నామ స్మరణతో మారుమోగాయి. ఆయా గ్రామాల ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తముల మంత్రోచ్చరణల,భక్తుల జయ జయ ద్వానాల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండుగలా, అంగరంగ వైభవంగా జరిపించారు. పుర ప్రజలు కళ్యాణ వేడుకలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి,భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: శ్రీరామ నవమి వేడు కలను పెద్దవూర మండలం ప్రజలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువజాము నుంచి రామాల యాల్లో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణాన్ని కన్నులపండువుగా అర్చకులలు జరిపించారు. మండలంలోని పెద్దవూర, చలకుర్తి, వెల్మ గూడెం, పర్వేదుల, ఉట్లపల్లి నాయిన వానికుంట గ్రామాల్లో. శ్రీ రామనవమి సందర్భంగా అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, ఎస్ సెల్ అధ్యక్షులు దండు బిక్షము,కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బు యాదగిరి, పీఏ సీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీరెడ్డి బాల్ రెడ్డి, వాసుదేవుల రవీందర్ రెడ్డి వారి వారి గ్రామాల్లో ప్రత్యేక పూజలు చేసి అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

అన్నదాన కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలంలోని పులిచర్ల గ్రామంలో ఆదివారం శ్రీ రామనవమి సందర్భంగా రామాలయంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ పాండన్న పాల్గొని, ప్రత్యేక పూజలు చేసి తదనంతరం కల్యాణ మహోత్సవానికి బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మెన్ బుర్రి రామిరెడ్డి, గ్రామ పురోహితులు శ్రీనివాస్ శర్మ గారు,పులిచర్ల ఆలయ చైర్మెన్ చుండూరి రామ్మూర్తి,ఆలయ వైస్ చైర్మెన్ వీరబోయిన వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి,బుడిగపాక సత్యనారాయణ, లక్ష్మయ్యకున్ రెడ్డి ముత్యం రెడ్డి, బీరవెల్లి వెంకటరెడ్డి, గుజ్జ చెన్నారెడ్డి, బాలగోని శ్రీనివాస్ గౌడ్, కంభంపాటి కృష్ణసుధీర్,కంభంపాటి అంజి,ఇంద్రకంటి వెంకటరెడ్డి, చాపల వెంకటేశ్వర రెడ్డి, పగిళ్ళ శంకర్, గజ్జల నాగార్జున రెడ్డి, గజ్జల శివారెడ్డి,చామల మధుసూదన్ రెడ్డి, బుసిరెడ్డి మట్టా రెడ్డి, అబ్దుల్ కరీం, మల్లికార్జున చారి, వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

మర్రిగూడ: శ్రీరామనవమి పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా వీక్షించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలు పార్టీల జిల్లా, మండల నాయకులు,తాజా మాజీ జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | ఏప్రిల్ 07, 2025 | www.navatelangana.com

సీతన్న జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడటౌన్



కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పారా సీతయ్య జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు మరియు సీతన్న మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని పలు వార్డులలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాలు రెడ్డి కార్యదర్శి పాలూరు సత్యనారాయణ మాజీ కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ సైదా నాయక్ వీరారెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ జ్యోతి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ నాయకులు భాగ్యరాజు రవి సీతన్న మిత్రమండలి సభ్యులు వెంకటరావు యాకూబ్ వెంకట్ గోపి సన్నీరు మురళి పాల్గొన్నారు.

నాడు కాలువల్లో నీళ్లు.. నేడు రైతుల కండ్లల్లో కన్నీళ్లు

నవతెలంగాణ-తుంగతుర్తి



నాడు కేసీఆర్ పాలనలో కాలువల్లో కాళేశ్వరం నీళ్లు పారిస్తే, నేడు కాంగ్రెస్ పాలనలో రైతుల కండ్లల్లో కన్నీరు కారుస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో ఎండిన వరి పంటలను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాగునీరు, తాగునీరు అందక రైతులు అరిగోస పడుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి అబద్ధాల ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగట్టేందుకు ఈనెల 27న వరంగల్ లో జరిగే రజతోత్సవ బహిరంగ సభకు వేలాదిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తూము వెంకన్న, నాయకులు వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలను 'ఏఐ'కు ముడిపెట్టడం హాస్యాస్పదం

- నెమళ్ల అరుపులు, జింకల చావులు, బుల్డోజరు కూడా ఏఐ సృష్టేనా ?
- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సీఎం రేవంత్ ఆధ్వర్యంలో జరిగిన రివ్యూలో కంచె గచ్చిబౌలి వాస్తవాలను ఏఐ(ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్)కు ముడిపెట్టడం హాస్యాస్పదంగా ఉందని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐ కంచె గచ్చిబౌలిలో పుట్టిందా అని ఆయన ఎద్దేవా చేశారు. అదేవిధంగా అక్కడ ఊర కుక్కలు జింకలను చంపింది ఏఐ సృష్టేనా అని ఆయన ప్రశ్నించారు. లేనివి సృష్టించడం తప్పుడు ప్రచారాలు చేయడం కాంగ్రెస్, రేవంత్‌కు అలవాటే అని విమర్శించారు. ఆయన తీరుకు సామాన్య ప్రజలు సైతం నవ్వుకుంటున్నరని పేర్కొన్నారు. ఏఐ యూనివర్సిటీ పెడతానన్న రేవంత్ ఆవిషయంలో ముందుకు సాగుతాడా అని అనుమానం వ్యక్తం చేశారు. ఇక ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కన్నా మీ అనుముల ఇంటెలిజెన్స్ నుమ్ముకోవడమే మంచిదని ఎద్దేవా చేశారు. వాళ్లిచ్చే బ్రీఫ్‌ను నమ్ముకుని నవ్వులపాలవుతున్నారని విమర్శించారు. అధికారులు, అనుచరులు ఇస్తున్న సలహాలపై పునరాలోచన చేసి మాట్లాడితే మంచిదని హితవు పలికారు. చైనా, పాకిస్తాన్ యుద్ధాలకు ఇక్కడ ఏఐకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఆ విషయాన్నీ గురించి అనేకమంది మాతో చెప్పి నవ్వుకుంటున్నారని తెలిపారు. ఈ విషయంలో కోర్టుకు పోతమంటే వాళ్లకు చివాట్లు తప్పవన్నారు. సుప్రీమ్ కోర్టు ఆదేశాలను దిక్కరించడం రేవంత్ పనిగా పెట్టుకున్నట్లు కనిపిస్తుందన్నారు. సుప్రీమ్ కోర్టు సుమోటోగా తీసుకున్నప్పుడే వాళ్ళ ఆలోచన మార్చుకోవాల్సిందని పేర్కొన్నారు. జబ్బును గుర్తించకుండా మందులు వాడతామన్న తీరులా రేవంత్ పోకడ ఉందన్నారు.యూనివర్సిటీనే మార్చుతామన్నా రేవంత్ లీకులు కూడా అనాలోచితమేనని విమర్శించారు. అసలు ఆ కొత్తగా యూనివర్సిటీ అనుకుంటున్న దగ్గరే 400 ఎకరాలు కూడా ఇచ్చుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. విద్యార్థులు, ప్రజలను తక్కువ అంచనా వేయడం సరికాదన్నారు. అసలు బీఆర్ఎస్ కంచె గచ్చిబౌలి విషయంలో రాజకీయాలు మాట్లాడలేదని ఒక ప్రశ్నకు ఆయన సమాధానంగా చెప్పారు. ఒకవైపు రాష్ట్రం నష్టపోతుందని జరిగిన అభివృద్ధి అంతా వెనక్కి పోతుందనే బాధ తమలో ఉందన్నారు. దీనికి తోడు జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటుందని బాధ తప్ప మరొకటి లేదని పేర్కొన్నారు. రేవంత్ ఇప్పటికైనా తెలివితక్కువ పనులు మానుకుని అభివృద్ధిపై దృష్టి పెడితే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

- టీఎస్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శీతల రోశపతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టాన్ని కలిగించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కూడా చట్టాలను వెంటనే రద్దు చేయాలని టీఎస్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి సీతల రోషపతి అన్నారు ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగ అసంఘటిత రంగ కార్మికులకు నష్టం కలిగించే చట్టాలపై దశలవారీగా, ఐక్య కార్మిక సంఘాల పోరాటానికి కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలి అన్నారు. ఈనెల ఈనెల 8వ తేదీన, హైదరాబాదులో భాగ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు సదస్సుకి అన్ని రంగాల, కార్మిక వర్గం ఉద్యోగుల అధికంగా కదిలి రావాలని, ఆయన కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేశారు ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, అసంఘటితరంగం కార్మికులు కనీస వేతనం 27000/బి వేల రూపాయలు ఇవ్వాలని ఈపీఎఫ్ పెన్షన్ నెలకి రూ.10 వేలు పెంచాలని, పెండింగులో ఉన్న జీవో నెంబర్ 21 22 23 24 25 లను గెజిట్‌లో ముద్రించి ప్రకటించాలని కార్మిక సమస్యలపై చర్చలు జరిపి పోరాటాలకు సమైక్య అవటానికి పెద్ద ఎత్తున ఉద్యోగ సంఘాలు కార్మిక సంఘాల నుండి కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు చల్లా వంశీ, టి ఎన్ టి యు సి నాయకులు తమ్మిశెట్టి రాములు, గుండెబోయిన వెంకన్న, యాదవ్, కంకణాల రామయ్య, సాముల కోటమ్మ పాల్గొన్నారు.

ఎర్ర శ్రీకాంత్ మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-కోదాడటౌన్



సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరుగుతున్న పార్టీ జాతీయ మహాసభలకు ప్రతినిధిగా హాజరై గుండెపోటుతో మృతి చెందటం బాధాకరమని అన్నారు. కార్మిక పక్షపాతిగా ఆయన కార్మికులకు, పార్టీకి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, నక్క గోపి, శ్రీను వెంకట్, నవీన్ ఉన్నారు.

రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి



ఈ నెల 27న వరంగల్లో జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు పూర్తి అయినప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం దురదృష్టకరమని ఇలాంటి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క ప్రజానీకం కూడా సంతోషంగా లేదని ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భారీ బహిరంగ సభకు గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కంచర్ల కుశలవరెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండగాని దుర్గయ్య,మాజీ ఉపసర్పంచ్ పోలేపాక పరమేష్,గుండగాని వీరయ్య,పంజాల యాదగిరి,పంజాల సోమయ్య,గుండగాని సూర్య ప్రకాష్,శ్రీహరి,కట్ల చంద్రయ్య, గోపగాని శ్రీనివాస్,లక్ష్మయ్య, దేవదాస్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నిందితులను గుర్తించి శిక్షించాలి

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలో ని ముకుందా పురం లో ఒక వ్యక్తి పై హత్యా యత్నానికి ప్రయత్నించిన దోషులను పోలీసులు వెంటనే గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు పందిరి నాగిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముకుందాపురంలో ఏనాడు కూడా హత్య ప్రయత్నాలు ప్రయోగాలు జరగలేదని చెప్పారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తన పొలం వద్దకు వెళ్ళి విద్యుత్ స్టాటర్ పట్టుకోగా విద్యుద్ఘాతానికి గురైయ్యారనే వార్తలు రావటం బాధకరమన్నారు. ఎవరో కావాలనే స్టాటర్ బాక్స్‌కు కరెంటు అమర్చారని గ్రామంలో చర్చ జరగటం క్షమించరాని విషయమ న్నారు. ఏనాడు కూడా ముకుందా పురంలో ఇలాంటి దుర్ఘటన జరగ లేదని చెప్పారు. ఇలాంటి సంఘట నలు జరిగితే సమస్యాత్మక గ్రామంగా చూసే అవకాశం వుంటుం దన్నారు. ఈ సంఘన జరిగిన కొద్ది సేపటికే పోలీసులు స్పందించి డాగ్ స్క్వాడ్‌తో రావటం దురదృష్టంగా బావిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ముకుందాపురానికి మంచి గ్రామంగా పేరుందని గుర్తుచేశారు. ప్లాన్ ప్రకారం మర్డర్ చేసేందుకు ప్రయత్నించినట్లు తెలి స్తే సహించేది లేదని హెచ్చరించా రు.అవసరమైత గ్రామ బహిష్కర చేస్తామని తెలిపారు.ఈ దుచ్చర్య కు ఎవరు పాల్పడినా దోషులను పట్టుకొని శిక్షించాలని సూచించా రు.అలాంటి వారిని వదిలే ప్రశక్తే లేదని చెప్పారు.ఇలాంటి సంఘ టనలను ప్రతి ఒక్కరూ ముక్త కం ఠం తో ఖండించాలన్నారు. పోలీసులు దోషులను పట్టుకొని చట్టా రీత్యా చర్యలు తీసుకోవాలని కో రారు. ఈ సమావేవం లో మండ ల కిసాన్ కాంగ్రెస్ అద్యక్షుడు నర్రా శ్రీపాల్ రెడ్డి, ఆదామ్,ఉపేందర్,నా గరాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలి

- చదువు మనిషి జీవితాన్ని మార్చివేస్తుంది
- యువత చెడు వ్యసనాలకు దూరంగా వుండాలి
- సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలి
- సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు దూరంగా వుండాలి
- ఇందిరమ్మ కాలనీలో జరిగిన ప్రజా భరోసా కార్యక్రమంలో ఎస్పీ నరసింహ

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలని, నేడు ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందని, కాబట్టి పేదలు తమ పిల్లలను తప్పనిసరిగా చదివించాలని జిల్లా ఎస్పి నరసింహ అన్నారు. శనివారం రాత్రి స్థానిక 8వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువు మనిషి జీవితాన్ని మార్చివేస్తుందని, పేద కుటుంబాలలో జన్మించి, కష్టపడి చదివి నేడు ఉన్నత స్థాయి కి చేరుకున్న వారు చాలామంది వున్నారని ఆయన అన్నారు. స్థానికంగా ఎక్కువగా పేదలు, మధ్యతరగతి ప్రజలు జీవిస్తున్నారని, కాబట్టి వారు ఎటువంటి గొడవలకు దిగకుండా ప్రశాంతంగా జీవించాలని పేర్కొన్నారు. గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా వుండాలని, గంజాయి యువతను నాశనం చేస్తుందన్నారు. కాలనీలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా తమ దృష్టికి తీసుకుని వస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామని అన్నారు. పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం పనిచేస్తుందని, మంచివారికి తాము అండగా వుంటామని తెలిపారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలని, ఆదార్ కార్డు, పాన్ కార్డు ఇతరులకు ఇవ్వ వద్దని, ఇస్తే వాటి ద్వారా సిమ్ కార్డులు తీసుకుని నేరాలకు పాల్పడే అవకాశం వుందని అన్నారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వుండాలని, వ్యక్తిగత వివరాలు ఇతరులకు చెప్ప వద్దని తెలిపారు. నేరాలకు పాల్పడే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని, ఒకసారి పోలీసు కేసు నమోదు అయితే జీవితంలో నష్టపోతారని పేర్కొన్నారు. కాలనీ లో కార్డన్ సెర్చ్ నిర్వహించి, సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. రూరల్ సిఐ రాజశేఖర్ మాట్లాడుతూ లోన్ యాప్ ల ద్వారా రుణాలు తీసుకోవద్దని, తెలియని వ్యక్తులు పంపే లింకులు ఓపెన్ చేయవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని, బండి కి ఇన్సూరెన్స్ చెల్లించాలని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్యూరెన్స్ కంపెనీ నష్టపరిహారం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ వీర రాఘవులు, ఎస్ఐ లు, ఆంజనేయులు, సాయిరాం, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, సైదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కమణీయం శ్రీ సీతారాముల కల్యాణం

- ఐక్యతతో కళకళలాడిన మండపాలు
- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు పూలదండలు సమర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు
- మంచిని గ్రహించాలన్నదే.. రామాయణ పరమార్థం
- వాడవాడలా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



సూర్యాపేట..

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండుగలా జరిగింది. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరం, అలంకార్ సెంటర్, విద్యానగర్, చర్చి కాంపౌండ్, శ్రీ రాంనగర్, బాలాజీ నగర్‌లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల వద్ద శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి బజార్ లోని వేదాంత భజన మందిరం వద్ద జరిగిన కళ్యాణ మహోత్సవంలో పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి -సునీత దంపతులు కల్యాణ వేడుకలో పాల్గొన్నారు. అద్యంతం శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలో కూర్చుని.. సంప్రదాయ పద్ధతిలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సమాజంలో మంచిని గ్రహించాలి అన్నదే రామాయణ పరమార్థం అని పేర్కొన్నారు. వందలు,వేలు ,లక్షల సంవత్సరాలనుండి శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవడం అంటే మంచి అనే సందేశం ఎప్పటికప్పుడు ఆయా సమాజలకు చెర వేయడమేనని ఆయన చెప్పారు. హైందవ ధర్మ విలువల ప్రామాణికతకు పెద్ద పీట వేసే హిందువుల పండుగ ఏదన్నా ఉంది అంటే అది శ్రీరామనవమినే నని ఆయన చెప్పుకొచ్చారు. సొంత రాష్ట్రంలో నిత్యకల్యాణం పచ్చ తోరణాలతో తెలంగాణ ప్రాంతమంతా విరాజిల్లుతుందని అన్నారు. సీతారామచంద్రమూర్తి చల్లని దీవెనలతో రరాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణాలో ఊరూరా జరుపుకుంటున్న శ్రీరామ నవమి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సీతారాముల దీవెనలు పొందాలని ఆయన అన్నారు. హక్కుల కంటే బాధ్యత గొప్పదని రామతత్వం, కష్టకాలంలో కలిసి నడుస్తుందని సీతతత్వం, కుటుంబ బాధ్యత పంచుకుంటుందని లక్ష్మణ తత్వం, ప్రతి అడుగులో మంచిని గ్రహించాలనే రామాయణ పరామార్థం అని అదే రామాయణం అని మనకు ఇచ్చే ఆదర్శ సందేశం అని ఆయన వివరించారు.ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవానికి హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,మున్సిపల్ మాజీ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ,మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలితా ఆనంద్,మాజీ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు ఫట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా మాంగల్య దారణ తంతును ఘనంగా నిర్వహించారు. అనంతరం బాలెంల కు చెందిన భక్తుడు గోటితో తీసిన బియ్యాన్ని తలంబ్రాలుగా పోశారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివాహం కాని వారికి శీఘ్రముగా కళ్యాణం జరుగుటకు కళ్యాణ కంకణాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, అన్నదానం నిర్వాహకులు దేవర శెట్టి సోమయ్య, దేవి దత్తు, ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి, నూక ముత్యాలమ్మ నాగమణి, కక్కిరేణి పద్మ కర్నాటి సూర్య కళ, మహంకాళి కవిత, ముదిరెడ్డి ప్రభావతి, బచ్చు నీరజ, చిల్ల అశ్విని కుమార్, సోమశేఖర్,ఓరుగంటి కనక రత్నం, ఓరుగంటి జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట..

బ్రాహ్మణ కళ్యాణ మండపంలో..

పట్టణంలోని శ్రీరాంనగర్ లోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చకిలం రాజేశ్వర రావు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కల్యాణ తంతును వేదపండితులు తేరాల కిషోర్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో సీతారాములకు జీలకర్ర-బెల్లం పెట్టి, అనంతరం తాళిబొట్టు కట్టించి, భక్తి శ్రద్ధలతో భక్తులచే తయారు చేసిన తలంబ్రాలు సీతారాముల కు పోసి కన్నుల పండువగా కళ్యాణం జరిపారు.ఈ చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ రామ నామం గొప్పదనాన్ని వివరించి, అందరూ రామ నామాన్ని జపించి రక్షణ పొంది ధన్యులు కండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు డా.ఆదుర్తి రామయ్య, బంధకవి కృష్ణ మోహన్, కట్టెకోల పూర్ణచందర్ రావు, టేకులపల్లి శ్రీనివాస రావు, తడకమళ్ళ లక్ష్మీ నర్సింహా రావు, డా.ఆదుర్తి రమేష్, చకిలం రజనీకాంత్, లక్ష్మీ నారాయణ, తుంగతుర్తి వేంకటేశ్వర రావు, వాసుదేవ రావు, ఎల్లాప్రగడ కోటేశ్వర రావు, శ్రీరేఖ, కట్టెకోల పద్మ, చకిలం కవిత, ప్రమోదిని, శ్రీదేవి, సుజాత పాల్గొన్నారు.



కోదాడ టౌన్..

కోదాడ టౌన్: కోదాడలో ప్రధాన దేవాలయ మైనటువంటి కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిపారు. మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న కోదండ రామాలయ కళ్యాణం ప్రాంగణం నందు సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండువగ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగయ్య నాలుగవతరమైన నాగు బండి రఘురామ్,సాయి ఆశ్రిత దంపతుల ఆధ్వర్యంలో స్వామివార్లను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివార్ల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక ఉత్తమ్ పద్మావతి కాలనీలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాలనీలో ఘనంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు స్వామివారి కల్యాణోత్సవం లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

నూతనకల్: రెండవ భద్రాద్రిగా పిలవబడే మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గ్రామం తో అన్ని గ్రామాలలో శ్రీరామ నవమి మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సీతా రాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా మిరియాల లో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆలయ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు గ్రామ పెద్దలు దరిపెల్లి వీరన్న అనంతుల శ్రీనులు స్వాముల వారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు తెచ్చి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో ఆలయ కమిటీ చైర్మన్ చురుకంటే చంద్రారెడ్డి తోపాటు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శిల్పకుంట్లలో సాయిబాబా ఆలయ ఆవరణంలో బాణాల సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని



నూతనకల్..

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కాప రవి మండల నాయకులు సంజీవరెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు తనుకునూరి సైదులు గౌడ్ గుణగంటి వెంకన్న బొడ్డుపల్లి అంజయ్య బంటు బద్రి మూడ్ మోహన్ నాయక్ పాల్గొన్నారు.

పెనపహాడ్: మండలంలోని చెట్ల ముకుందాపురం, ఆదివారం గ్రామపంచాయతీలో వేర్వేరుగా జరిగిన సీతారామ కల్యాణ మహోత్సవం ఆదివారం కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. దేవుని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించినారు. ఎస్సీ మాలవాడలోని శ్రీరాముని గుడి దగ్గర, సీతారామ కల్యాణ మహోత్సవంలో భక్తులు, వరకాల గడ్డయ్య, రుంజ శ్రీనివాసు, వాసా నాగరాజు, వరకాల లక్ష్మయ్య, మహిళలు, భక్త బృందం, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిలుకూరు: మండలంలోని 17 గ్రామాలలో సీతారాముల కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రామాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించారు కళ్యాణం అనంతరం అన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



మోతె..

అర్వపల్లి: శ్రీరామనవమి వేడుకను పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణోత్సవం మండల కేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల దేవాలయాల్లోనూ కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాలకు చెందిన పలువురు నాయకులు గ్రామస్తులు గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు శ్రీరామమాచార్యులు పవనాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మోతె : పలు గ్రామాల్లో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం ప్రతి గ్రామంలో సీతారాముల కల్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల నర్సిరెడ్డి కోలలింగయ్య దంపతులు స్వామివారి వివాహ తంతు జరిపించారు. ఈ సందర్భంగా హెూంగార్డు నిమ్మల నర్సిరెడ్డి భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో మద్రు అయోధ్య పజ్జురి వెంకన్న, మాజీ ఎంపీటీసీలు మద్ది మధుసూదన్ రెడ్డి, బానోతు మధు, వార్డు మెంబర్ పజ్చూరి నారాయణ, రాచకొండ మనమ్మ, కోలా లక్ష్మీ కృష్ణ నిమ్మల ప్రభాకర్ రెడ్డి, మద్రు సతీషు వేద పండితులు విష్ణు పాల్గొన్నారు.

చింతలపాలెం: శ్రీ రామ నవమి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆయా శ్రీ రామ ఆలయాలల్లో పూజారులు రాముల వారికి సీతమ్మ వారికి కళ్యాణం చేసారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని కోదాడ సిఐ రజిత రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అంతిరెడ్డి, ఆయా దేవాలయల పూజారులు, ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రము తో పాటు మండలంలోని రెడ్డిగూడెం, వివిధ గ్రామాల్లో శ్రీరామ నవమి నీ పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణాన్ని భక్తులు గ్రామ ప్రజలు సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించుకున్నారు.మండల కేంద్రంలో నీ రామాలయం లో వేద పండితులు శ్రీ అనంతరామ శర్మ ఆధ్వర్యం లో ఈ కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. రెడ్డిగూడెం గ్రామంలోని రామాలయంలో వేద పండితుల బ్రహ్మాచారి కల్యాణాన్ని నిర్వహించగా స్వామి వారికి బాధలాల్ మయాంక్ కుటుంబ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ కమిటీ సభ్యులు రిటినేని వెంకటయ్య, తాందారి ప్రతాప్ జేన్నయ్య గుండాల వెంకన్న, దుగ్యాల కిషన్ రావు, బరపటి ఉపేందర్, నల్లాని సోమేశ్వర రావు,బెడద వెంకన్న పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలో, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాములోరి కళ్యాణాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నామ జపం మారు మోగింది. పాలు పండ్లు బెల్లం పానకం భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ నూతన చైర్మన్ ఎలగందుల సంజీవ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన పూజారి కాటూరి రామాచార్యులు ఆయా గ్రామాల ఆలయాల ప్రధాన పూజారులు ధర్మకర్తలు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

నవతెలంగాణ
నవ్యత తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఏప్రిల్ 07, 2025 | www.navatelangana.com

ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- భక్తుల దాహార్తి తీర్చిన కళ్లెం విజయజహంగీర్‌గౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఎండాకాలం కావడంతో మాజీ వార్డుసభ్యులు కళ్లెం విజయ జహంగీర్ గౌడ్ భక్తుల దాహార్తిని తీర్చడానికి సొంత నిధులతో వాటర్ బాటిల్స్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, సుంచు సంజీవ పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రంలో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన గంధమల్ల యాదయ్య తండ్రి పాపయ్య తన వ్యవసాయ క్షేతంలో ఆదివారం గడ్డికి నిప్పంటుకొని మంటలు వ్యాపించడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే పోలీసులు, ఫైరింజన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వల్ల ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించలేదని, మంటలు పూర్తిగా అదుపులో కొచ్చాయన్నారు.



కార్మికోద్యమ నాయకులు బీటీరణదివే స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై భారత కార్మిక ఉద్యమ నాయకులు బీటీ.రణదివే స్ఫూర్తితో సంఘటిత ఉద్యమాలు నిర్మించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. స్థానిక రామన్నపేట సీఐటీయూ మండల కార్యాలయంలో ఆదివారం సీఐటీయూ అఖిల భారత మాజీ అధ్యక్షుడు, కార్మికోద్యమ నాయకుడు బీటీరణదివే 35వ వర్ధంతిని సీఐటీయు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడారు. నూతన లేబర్ కోడ్లతో కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. దేశ సంపదను మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అవలంబించే నిరంకుశ కార్మిక వ్యతిరేక విధానాలపై మే 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలు, కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, బండెల భిక్షం, మండల నాయకులు నకిరేకంటి రాము, వంగాల మారయ్య, గాదె కృష్ణ, మునికుంట్ల లెనిన్, భీంపాక ప్రశాంత్, అల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేటలో..

భువనగిరిటౌన్: మోత్కూర్ మండల బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కార్మికులు పాల్గొని బీ.టీ రణదీవే చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కూరెళ్ళ నరసింహ, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు బొల్లు యాదగిరి, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కే శ్రీను,ఉపాధ్యక్షులు కందుకూరి నరసింహ,సహాయ కార్యదర్శి కూరెళ శ్రీశైలం, కూరెళ్ళ రోశయ్య, జిట్ట మల్లేష్ ,వరికుప్పల పరమేష్, రాజు, మహేష్, యాదయ్య పాల్గొన్నారు.


మోత్కూరులో..

రైతాంగానికి సాగు, తాగునీరందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరిబాలరాజుగౌడ్

నవతెలంగాణ-మోటకొండూరు

గోదావరి జలాలను బునాది గాని కాలువ ద్వారా మూటకొండూరు ప్రజలకు రైతంగానికి సాగు, తాగునీరందించాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు మాటూరిబాలరాజుగౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో ఆ పార్టీ గ్రామశాఖ సమావేశం ఆడెపుస్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో భాగంగా బునాది గాని కాలువ ద్వారా గోదావరి జలాలను మోట కొండూరు మండలంలోని కాటేపల్లి ముత్తిరెడ్డిగూడెం, కొండాపురం, నాంచారిపేట, కదిరేని గూడెం ,వివిధ గ్రామాలకు తాగు, సాగు నీరందించాలని డిమాండ్ చేశారు. 18 ఏండ్లుగా బునాది గాని కాలువ పనులు నత్తనడకన సాగుతున్నాయని, ప్రభుత్వం నిధులు కేటాయించినట్టు ప్రకటించినా అది అమల్లోకి రాకపోవడం విడ్డూరమన్నారు. మండలంలో వందలాది ఎకరాలు ఎండిపోయిందని, రైతులు అప్పుల పాలై దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు.అనేకమంది చేతివృత్తిదారులు వ్యవసాయ కూలీలుపనులు లేక వలసలు పోతున్నారన్నారు.వారికి స్థానికంగా పనులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు, గ్రామ శాఖ కార్యదర్శి ఆడెపు స్వామి, సహాయ కార్యదర్శి దండ్ల భాస్కర్, ఆడెపు ఇస్తారి, గండికోట దుర్గయ్య, దుంప అనిల్, గండికోట శ్రీనివాస్, అలకుంట్ల నర్సింహ, గండికోట వెంకన్న, సోములు పాల్గొన్నారు.



15న ఏఐటీయూసీ జిల్లా మహాసభలు

నవతెలంగాణ-మోటకొండూరు

ఈ నెల 15వ తేదీన మోటకొండూర్ మండలకేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాలులో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బొలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మోటకొండూరు మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల 3వ మహాసభ కొల్లూరి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ మీసేవలో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్‌లైన్‌లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, భవననిర్మాణకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా బొలగాని సత్యనారాయణ, సలహాదారులుగా గాదేగాని మాణిక్యం, అధ్యక్షులుగా కొల్లూరి మల్లేష్, ఉపాధ్యక్షులు బోళ్ల శ్రీనివాస్, నల్ల రఘు, ప్రధాన కార్యదర్శి గా బీరకాయల మల్లేశ్, సహాయ కార్యదర్శిగా బొట్ల జహంగీర్, గువ్వా వెంకన్న,కోశాధికారి పసుల నర్సింహాలతో పాటు మరో 11మందిని కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలపరిధిలోని రాపాక (డి)గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలుకేంద్రాన్ని ఆదివారం మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి ప్రారంభించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ : రైతుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలుకేంద్రంలోని వరిన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచిం చారు.వరి ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 సన్న వరిధాన్యం పండించిన రైతులకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, చిప్పలపల్లి పరుశరాములు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అల్లే కల్పన, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీ యాదయ్య వీఓఏ అఫీదా, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

గేదె పాలకు 5 రూపాయలు పెంపు

- ఆవు పాలకు తగ్గింపు
- యాదాద్రి జిల్లాలో 3500 మంది పాడి రైతులు
- జిల్లాపై నెలకు రూ.5 నుంచి రూ.6 లక్షల భారం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ (విజయ డైరీ) ప్రస్తుత కాలానుగుణంగా గేదె పాలకు సుమారుగా నాలుగు రూపాయల నుంచి 5 రూపాయల వరకు పెంచింది. అదే సందర్భంలో ఆవుపాలకు మూడు రూపాయల నుంచి రూ.4 వరకు తగ్గించింది. వివరాలను పరిశీలిస్తే పాలలో వెన్నశాతం ఆధారంగా ధరలను నిర్ణయించినట్లు అధికారులు చెబుతుండగా, గేదెపాలు పోసే రైతులకు లీటర్‌కు రూ.5 చొప్పున అనగా 10శాతం వెన్న ఉండే గేదె పాల ధర లీటర్‌కు గతంలో రూ.80 ఉండగా ప్రస్తుతం 85 రూపాయలకు సవరించింది.ఆవుపాలు మూడు శాతం వెన్న ఉంటే ఆవుపాలకు లీటరుకు రూ. 37 చొప్పున, 4.5 వెన్న శాతం ఉంటే లీటర్‌కు 41.60 పైసల చొప్పున రైతుకు చెల్లించనున్నారు.ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈ ధరలు అమల్లోకి వస్తాయని, ప్రతి మూడు నెలలకోసారి పాలసేకరణ ధరలను పెంచడం తగ్గించడం చేసే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు.

పేరుకు మాత్రమే గేదెపాలు పెంపు....?

గేదెపాలను 10 వెన్న శాతం ఉంటే రూ.80 నుంచి రూ.85 పెంచామని చెప్పినప్పటికీ, ఆచరణలో మాత్రం ఏడు శాతం నుంచి 10 శాతం గేదెలు ఆరునెలల తర్వాత మాత్రమే ఏడుశాతం పైగా వెన్నశాతం వచ్చే అవకాశం ఉంటుంది. గేదె దూడకు జన్మనిచ్చిన మొదటి ఆరు ఏడు నెలలు ఐదు నుంచి ఏడు మాత్రమే వస్తుంది. ఇలా చేయడం వలన గేదెపాలు ఒక పూట అనగా పాలు ఇవ్వలేని చివరిదశలో మాత్రమే 10శాతం వస్తుంది. చాలా తక్కువ మందికి మాత్రమే ప్రయోజనం చేకూరి అవకాశం ఉంది.

ఆవు పాలకు మూడు రూపాయలు తగ్గింపు

ఆవు పాలకు సుమారుగా 39 రూపాయల వరకు లీటర్‌కు పడే అవకాశం ఉండగా ప్రస్తుతం తగ్గిన ధరలతో 34 రూపాయల వరకు పడిపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.గతంలో ఎస్ఎంఎస్ పేరుతో రూపాయి 50 పైసలు తగ్గించిన విజయడెయిరీ, ప్రస్తుతం మరో మూడు రూపాయలకు పైగా తగ్గించింది. మొత్తంగా చూస్తే నాలుగు రూపాయలకు పైగా ధరను తగ్గించినట్లు రైతులు చెబుతున్నారు. గతంలో విజయ డైరీ పాల బిల్లులు చెల్లించడం లేదని ఆందోళన చేసిన సందర్భంలో గేదెపాలు పెంచి ఆవుపాలు ధర తగ్గించడం సరైన నిర్ణయం కాదని కొంతమంది చెబుతుండగా,గేదెపాలకు ధర పెంచడం మంచి నిర్ణయమని అంటున్నారు.


(ఫైల్‌ఫొటో)

యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా 3500 మంది రైతులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా రూ.2500 నుంచి రూ.3500 మంది వరకు రైతులు పాలను మదర్‌డెయిరీకి వస్తున్నారు. ఇందులో బర్రెలపాలు సుమారు 2000 మంది రైతులు రోజుకు 4000 లీటర్ల చొప్పున పోస్తున్నారు. అనగా రోజుకు రూ.20 వేల చొప్పున నెల రోజులకు రూ.6 లక్షలు విజయడెయిరీపై భారం పడనుంది.ఆవుపాలు సుమారు 2000 మంది పాడిరైతులు 10,000 లీటర్లు పాలను పూస్తున్నారు.గతంలో టోటల్ సాలిడ్ కామీల్‌కు 350 రూపాయలు చెల్లించేది ప్రస్తుతం రూ.320కి తగ్గించినట్లు చెబుతున్నారు. గేదెపాల ధరను పెంచడం ఆవుపాల ధరను తగ్గించడంతో రైతుల నుంచి పెద్దగా స్పందన లేదు. బాగా గతంలో ఎస్ఎన్ఎస్ పేరుతో రూపాలు తగ్గించినట్లు రైతులు వాపోతున్నారు.



దళితుడు ఇంట్లో సన్న బియ్యంతో భోజనం చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

శ్రీరామనవమిని పురస్కరించుకుని చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో ఆదివారం రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలక్ష్మి దంపతులు.రామాలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించడానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు.ఆలయ కమిటీ సభ్యులు ప్రతిమలను అందజేశారు.అనంతరం కాంగ్రెస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ సతీమణి బోయ నవనీత బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని అపోలో హాస్పిటల్ హైదరాబాదులో రూ.10 లక్షలు సొంత ఖర్చుతో మెరుగైన చికిత్స అందించి వారింటికి వచ్చి పరామర్శించడంతో రాజగోపాల్ రెడ్డి దంపతులకు శాలువాతో ఘనంగా బోయ దేవేందర్ సతీమణి నవనీత సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని వడ్డించి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డిరాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ అధిష్టానం నిర్ణయం మేరకు సన్నబియ్యం లబ్దిదారుల ఇంట్లో ఎమ్మెల్యేలు,మంత్రులు భోజనం చేయాలన్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేయడం సంతృప్తినిచ్చిందనీ రాజగోపాల్‌రెడ్డి మీడియాతో చెప్పారు. పేదలకు రెండు పూటలా కడుపునిండా భోజనం పెట్టే పథకం తెచ్చిన ప్రభుత్వ ఉన్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, మండల,పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్ సుర్వి నర్సింహగౌడ్, బోయరామచందర్, మోగుదాల రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాముల వారి గుడివద్ద గ్రామ భక్త జనుల సమక్షంలో శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. తనంతరం గ్రామ ప్రజలకు భక్తులకు భువనగిరి ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఎడ్ల అనిల్ కుమార్ ప్రశాంతి సహకారంతో మహా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, యువ నాయకులు ఎడ్ల వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి,దొంకేన అశోక్,మోర నర్సిరెడ్డి,వల్లందాసు పరమేష్, ఎడ్ల లింగారెడ్డి, మోర రాం రెడ్డి,అన్నెపు శ్రీశైలం,ఎండి బాబా,నకిరేకంటి సుధాకర్ అంజిరెడ్డి,జూపల్లి బాలయ్య,జూపల్లి నర్సింహ,బిచ్చాల మైసయ్య పాల్గొన్నారు.


ఆత్మకూరుఎం : మండలకేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాల, బ్రాహ్మణుల వేద మంత్రాలతో ఘనంగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులు ఒడిబియ్యం, కొబ్బరికాయలు, కానుకలు సమర్పించుకున్నారు. మురారిశెట్టి జ్యోతి కిషన్ దంపతులు సహకారంతో అన్నదానం నిర్వహించారు. దాతలకు దేవల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ గుండెగాని ఐలయ్య, ప్రధాన అర్చకులు గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ జన్నాయి కోడి నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, దేవాలయ కమిటీ డైరెక్టర్లు యాస గోవర్ధన్‌రెడ్డి, ఎలిమినేటి ఎలేందర్, మజ్జిగ నరేష్,పైళ్ల ప్రశాంత్, నర్సింహ పాల్గొన్నారు.అదేవిధంగా మండలంలోని పారుపల్లి గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ సువర్ణ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అడ్డగూడూరు: మండలంలోని అడ్డగూడూరు, బొడ్డుగూడెం, చౌళ్లరామారం, జానకిపురం గ్రామాలలో సీతారాముల కల్యాణాన్ని తిలికించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. గ్రామ పెద్దలు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పెద్దలు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేసారపు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఇటికాల చిరంజీవి, తోట విద్యాసాగర్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ననుబోతు సైదులు,కందాల బాల్ రెడ్డి,సమ్మయ్య పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండల కేంద్రంతో పాటు గుడిమల్కాపురం, పుట్టపాక, రాచకొండ, సర్వేలు,చిల్లాపురం తదితర గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కల్యాణకార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గుడిమల్కాపురం ,నారాయణపురం గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్: మండలంలోని పహిల్వాన్ పురం, రెడ్లరేపాక, కంచనపెల్లి, వెంకటాపురంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో, వర్కట్‌పల్లి, సంగెంలో, అక్కంపల్లి, నాతాళ్లగూడెం, మాందాపురం, టేకులసోమారం, వెల్వర్తి లలోని రామాలయాలలో ఆదివారం శ్రీ రామనవమి పురస్కరించుకొని శ్రీ సీతా సమేత శ్రీ రామచంద్రస్వామి తిరు కళ్యాణం అంగరంగ వైభవంగా, భక్తుల కనుల పండువగా వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అక్కంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన్ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, వాకిటి పద్మా అనంతరెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, చిట్టెడి జనార్ధన్‌రెడ్డి, నూతి రమేష్, రేపాక ప్రదీప్‌రెడ్డి, పాశం సత్తిరెడ్డి, బద్దం సంజీవరెడ్డి, కీసరి రాంరెడ్డి, మీసాల శేఖర్, మల్లేశం, మోటే నరసింహ, పలుసం బాలరాజు, దేశిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మేరెడ్డి రామలింగారెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో మార్కండేశ్వర స్వామి దేవాలయంలో లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తడక లత వెంకటేశం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు వంకమామిడి శివారెడ్డిగూడెం ఆయా గ్రామాలలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు అంకం వినోద్, అంక మురళి, లక్ష్మీనారాయణస్వామి దేవాలయ కమిటీ సభ్యులు ,మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


వలిగొండలో..

ఆలేరుటౌను: ఆలేరు పట్టణం లో పోచమ్మ దేవాలయం, బొడ్రాయి ,రంగనాయక ఆలయం, శ్రీ కనకదుర్గ ఆలయంలో, శివాలయం, సాయిగూడెం రామాలయం మండలంలోని గుండ్లగూడెం ,కోలనుపాక, కొల్లూరు, పటేల్ గూడెం ,శ్రీనివాసపురం ,శారాజుపేట , టంగుటూరు, కొల్లూరు, తూర్పు గూడెం, శర్బనాపురంతో పాటు మండలంలో పలు గ్రామాలలో సీతారాముల కళ్యాణం వేదమంత్రోచరణల మధ్య , మేళ తాళాలతో, భక్తుల సమక్షంలో వేద పండితులు ముత్యాల తలంబ్రాలతో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పోచమ్మ తల్లి దేవాలయం వద్ద శ్రీ భగత్ యూత్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి కళ్యాణోత్సవం పండితులు ఆలేరు రంగన్న ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ సీతారాముల కల్యాణంలో రాపల్లి శ్రీనాథ్-లావణ్య, సబ్బన్ లక్ష్మీనారాయణ - ప్రశాంతి దంపతులు కల్యాణంపై కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మాజీ జడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, బోట్ల విశ్వేశ్వర్, సబ్బన్ సుభాష్, పాశ%ఱ%కంటి శ్రీనివాస్, బండ శ్రీనివాస్, దయ్యాల సిద్దులు, గాడిపెల్లి కృష్ణమూర్తి, నరసింహులు, శీల వెంకటేష్, ద్వారపు శివశంకర్, తిరునగరి శ్రీనివాస్, చిట్టిమిల్ల సిద్దులు, పిడిశెట్టి తిరుపతి, నమిలే శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, ఆడిపు రాములు, పేరపు శ్రీధర్, చిన్నం సిద్దులు, కుడికాల భానుచందర్, భాను ,సబ్బన్ నవీన్, ప్రవీణ్, సునీల్, శీల కార్తీక్, పాశీకంటి రోహన్ కుమార్, కుడికాల రాకేష్, సబ్బన్ గణవర్ధన్, ఆడేపు భరత్, సబ్బన్ సాయి, గాడిపెల్లి శ్రీవత్స పాశికంటి దీక్షిత, ఆడెపు సంధ్య శ్వేత, కుడికాల నందిని, సబ్బన్ సిరి, గాడిపెల్లి సహస్రిని, లహరి, నందిని తదితరులు పాల్గొన్నారు. బొడ్రాయి రంగనాయక ఆలయం వద్ద రంగన్న పంతులు ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హలో, నూతన జంటలు కళ్యాణంలో కూర్చున్నారు.


ఆలేరులో...

ఆలేరులోని శివాలయంలో (.శివాలయం నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో అఖిలాండకోటి బ్రహ్మాండనాయుకుడైన శ్రీరాముడు,సీతమ్మల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.ఆలయంలో పూజారి టంగుటూరి ఋషి ఆధ్వర్యంలో సీతారాముల స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న బొమ్మ మురహరి-సుమ,గోసిక గిరీష్ -సంధ్య రాణి దంపతులు కూర్చొని పెళ్లి తంతు ఎంతో ఘనంగా నిర్వహించారు.రామయ్య పెళ్లిని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చారు.భక్తులు సీతారాముల పాదాలపై తలంబ్రాలు వేసి కార్యక్రమానికి ఆలయ కమిటీ నిర్వాహకులు చింతకింది రామానుజం,ఎలగందుల శ్రీను,పులగం భాస్కర్,బొద్దుల శ్రీను,చిటిమిల్ల వెంకటేష్, బొమ్మశివ లింగం,మార్గం నరహరి,కటకం సిద్దిరాజు,కన్నె వినయ్, మార్గం శ్రీను,బొద్దుల రమేష్, బాల్దే దామోదర్,పాశికంటి సంతోష్,జోగు శ్రీను,మార్గం శ్రీను,పిస్కె ఉపేందర్ భక్తులు పాల్గొన్నారు.

సాయిగూడెం గ్రామంలో : సాయిగూడెంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యులు కిషోర్ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు.మాజీ మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు బీదని బాలరాజు ,పుట్ట పవన్ ,గంగాదారీ సుధీర్ ,కొండ చంద్రారెడ్డి, గోపు మహేందర్‌రెడ్డి ,గంగదారి రాజు తదితరులు పాల్గొన్నారు. కొలను పాక గ్రామంలో శ్రీ వీరనారాయణ స్వామి ఆలయం వద్ద అర్చకులు పాండురంగ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

అలేరు మండలం కొల్లూరు గ్రామంలో శివాలయంలో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్పు ,ఆలేరు శాసనసభ్యులు, బీర్ల ఐలయ్య బీర్ల అనిత దంపతులు, రాష్ట్ర మహిళ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి ప్రత్యేకపూజలు నిర్వహి ంచారు.నియోజకవర్గ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి వారిని సాధారణంగా ఆహ్వానించి బీర్ల ఐలయ్య దంప తులకు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నీలాం పద్మ వెంకటస్వామి ,ఎజాజ్, శంకరయ్య, బాలరాజు, నర్సింహాచారి పాల్గొన్నారు.


సంస్థాన్‌నారాయణపురంలో..

రామన్నపేట: మండలకేంద్రంలోని చెన్నకేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, బీసీ కాలనీ సమీపంలోని పెరుమాండ్ల ఆంజనేయస్వామి ఆలయంలో, మండలంలోని కక్కిరేణి గ్రామ సరిహద్దులోని అనంత స్వర్ణగిరి దేవాలయంలో, సిరిపురం గ్రామంలోని రామాలయంలో, వెల్లంకి గ్రామంలో, ఇంద్రపాలనగరం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రద్ధలతో అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ లవణం ఉపేందర్, శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షులు ఉంద్రా లింగారెడ్డి, మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ, స్థానిక ఎస్ ఐ పి మల్లయ్య, వివిధ పార్టీల నాయకులు గరిక సత్యనారాయణ, గోదాసు పృథ్వీరాజ్, సాల్వేరు అశోక్, జెల్ల వెంకటేష్, రామిణి రమేష్, బొడ్డు సురేందర్ రావు, బట్టే సంతోష్ కుమార్, కోట సుధాకర్, సాల్వేర్ లింగం, జేవీఎస్ఎస్ మనీ, అనంత కుమార్, దావునూరి అజయ్, పల్లపు దుర్గయ్య, చోల్లేటి పాండురంగా చారి, పిట్ట కృష్ణారెడ్డి, కిషన్ రావు, సామజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్: శ్రీ రామనవమి పురస్కరించుకొని శ్రీ సీతా సమ్మేతరామచంద్రస్వామి తిరుకళ్యాణాన్ని అంగరంగ వైభవంగా, ,భక్తుల కన్నుల పండువగా వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.వలిగొండలో శ్రీ రాములవారి కళ్యాణానికి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కుంభం విద్యాసాగర్‌రెడ్డి, నూతి రమేష్, కుంభం వెంకటపాపిరెడ్డి, బోళ్ల శ్రీనివాస్, రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలల ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరణ

నవతెలంగాణ-భువనగిరిటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరగాల్సిన గ్రూప్ (B)ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరణ చేయుచున్నామని శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల మోత్కూర్ కరస్పాండెంట్ సీహెచ్.సత్యంగౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు నేటి నుంచి డిగ్రీ II. IV. VI sem ప్రాక్టికల్ జరగాల్సి ఉండడంతో కళాశాలలకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు మూడేండ్లుగా రాక పోవడంతో యాజమాన్యాలు, విద్యార్థులు ఎంతో ఇబ్బందికి గురవు తున్నారని, దీంతో కూడా యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయి వడ్డీలు కట్టలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన చెందుతున్నాయన్నారు.గ్రూప్ (A) ప్రాక్టికల్ ఇటీవల ప్రాక్టికల్స్ బహిష్కరించిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,ఇది ఇట్లనే కొనసాగితే ఈనెల 11 నుండి థియరీ పరీక్షలను కూడా బహిష్కరణ చేయడం జరుగుతుందన్నారు.

బహదూర్ పేట నూతన పూజారిగా కుళ్ళ సిద్దులు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం బహదూర్ పేట బీరప్పగుడి ఆవరణంలో ఆదివారం కురుమ లు పూజారి గా కూళ్ళ సిద్దులను కురుమ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన పూజారిగా కుళ్ళ సిద్దులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కురుమ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో మాజి పూజారి కుళ్ళ సత్తయ్య, సాయిలు, మల్లయ్య, రాంనర్సయ్య, బుచ్చయ్య, సత్తయ్య, సిద్దులు, వెంకటేష్, జహంగీర్, భాస్కర్, శ్రీనివాస్, మహేష్, మధు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ప్రారంభించినట్లు విశ్వాన పరిచర్య ప్రార్థన మందిరం చైర్మన్, పాస్టర్, సామా జికవేత్త ధీరావత్ హన్యానాయక్ అన్నారు. తన తల్లి ధీరావత్ బోడమ్మ జ్ఞాపకార్థంగా ఆదివారం మిర్యాలగూడలో ఆయన చలివేంద్రం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాని అన్నారు. కార్యక్రమంలో రమాబాయి పాల్గొన్నారు.

తాజ్‌పూర్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామంలో ఆలయ చైర్మన్ డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏటా తమ గ్రామంలో స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల పై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని వారి స్వామి వారిని కోరుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్‌పీఎఫ్ ఆధీనంలోకి సాగర్ ప్రాజెక్ట్ !

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ తిరిగి ఎస్‌పీఎఫ్ (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) బలగాల ఆధీనంలోకి రానున్నట్లుగా తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు గత కొన్ని సంవత్సరాలుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు రాష్ట్ర పరిధిలోని స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రాజెక్టు భద్రత విధులను నిర్వహించేవారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ఒక రోజు ముందు సాగర్ ప్రాజెక్టును ఆంధ్ర పోలీసు బలగాలు సహాయంతో ఆంధ్ర ప్రభుత్వం డ్యాం సగభాగాన్ని స్వాధీనం చేసుకుంది. ఎన్నికల సమయం కావడంతో తెలుగు రాష్ట్రాల మధ్యన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలు అయినా సిఆర్‌పిఎఫ్ బలగాలను సాగర్ డ్యాం పైన ఏర్పాటు చేసింది. గత 15 నెలలుగా కేంద్ర బలగాలే డ్యాం భద్రత విధులను నిర్వహిస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యాం పై కుడి వైపున ఆంధ్ర రాష్ట్ర నుండి సిఆర్పిఎఫ్ బలగాలు, తెలంగాణ వైపున తెలంగాణ రాష్ట్రం నుండి సిఆర్‌పిఎఫ్ బలగాలు విధులు నిర్వహిస్తున్నాయి. నాగార్జునసాగర్ డ్యాం కేంద్ర బలగాలు స్వాధీనం చేసుకోక ముందు తెలంగాణ రాష్ట్ర స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ బలగాలు భద్రత విధులు నిర్వహించేది. గత 15 నెలలుగా సాగర్ ప్రాజెక్టు పై స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సాగర్ ఎడమ కాలువ ప్రధాన ద్వారం వద్ద, ఎడమ ఎర్త్ డ్యాం పై,420 గ్యాలరీ వద్ద విధులు నిర్వహిస్తూ ప్రధాన డ్యామ్ పై సి ఆర్ పి ఎఫ్ బలగాలకు సహకారాన్ని అందిస్తూ నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నాయి. అయితే కేంద్ర బలగాలు నాగార్జునసాగర్ డ్యాం భద్రత విధులను ఎఫ్ పిఎఫ్ బలగాలకు అప్పగించి వైదొలగనున్నట్లుగా తెలుస్తుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు కేంద్ర బలగాల ఉన్నతాధికారుల నుండి రెండు రోజుల క్రితమే వచ్చి నట్లుగా తెలుస్తుంది. దీనికి సంబంధించి స్థానిక ఇరిగేషన్ అధికారులు కూడా కేంద్ర బలగాలు సాగర్ డ్యాం విధుల నుండి వైదొలగే అవకాశం ఉందని ఈ పూర్తి వివరాలు తమకు తెలియవని తెలిపారు. ఒకవేళ కేంద్ర భద్రత బలగాలు సాగర్ డ్యామ్ నుండి వెళ్లిపోగానే రాష్ట్ర బలగాలు అయిన స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధీనంలోకి సాగర్ ప్రాజెక్టు వెళుతుందన్నారు. నాగార్జునసాగర్ డ్యాం పై భద్రత విధులు నిర్వహిస్తున్న కేంద్ర బలగాల ఉన్నతాధికారులు కూడా తాము నాగార్జునసాగర్ డ్యాం భద్రత విధుల నుండి వైదొలగటానికి ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉందని ఉన్నత స్థాయి అధికారుల నుండి ఎప్పుడు ఉత్తర్వులు వస్తే అప్పుడు సాగర్ డ్యాం భద్రత విధుల నుండి వైదొలగి వెళ్లిపోతామన్నారు. గత మూడు నెలల క్రితం కూడా సాగర్ డ్యాం భద్రత విధులు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలకు సాగర్ ను కాళీ చేయాలని ఉత్తర్వులు రావడంతో తెల్లవారుజామున తమ కార్యాలయాన్ని,నివాసాలను ఖాళీ చేసి సాగర్ నుండి వెళ్ళిపోయి తిరిగి ఉత్తర్వులు రావడంతో రాత్రికి సాగరుకు చేరుకొని సాగరడం భద్రత విధులు చేపట్టారు. ఇప్పుడు కూడా సాగర్ డ్యామ్ ను భద్రతా విధుల నుండి వైదొలగాలని ఉత్తర్వులు వస్తున్నట్లుగా కేంద్ర బలగాల స్థానిక అధికారులకు సమాచారం ఉన్న పూర్తిస్థాయి ఉత్తర్వులు వచ్చేవరకు విధులు నిర్వహించే అవకాశం ఉంది.

రైతులకు వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలి

రైతులకు ఇచ్చిన ప్రభుత్వ హామీలను అమలు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రైతులకు వెంటనే రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ పోచంపల్లి కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం పట్టణ కమిటీ సభ్యురాలు బేతి కమలమ్మ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024 వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని, యాసంగి పంట కోతకు వచ్చినా నేటికీ భూదాన్‌పోచంపల్లి పట్టణం, మండలంలోని రైతులకు రైతు భరోసా డబ్బులివ్వకపోవడం చాలా దారుణమన్నారు.రైతులు అనేక రకాలైన అప్పులు చేసి పంటకు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తే మూసీ జల కాలుష్యంతో అనేక రోగాలతో సరిగా పంట పండగ, పండిన పంటకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి ఎల్లక అప్పుల పాలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వము పోచంపల్లి పట్టణ మండల రైతాంగ మీద ఎందుకు ఇంత వివక్షత చూపుతున్నది నర్సింహ ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము రాష్ట్రంలో కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారని కానీ మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆ ప్రస్తావనేలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రుణమాఫీ కాని రైతులందరికీ రుణమాఫీ చేయాలని, నాణ్యతలేని కల్తీ విత్తన వ్యాపారాన్ని అడ్డుకొని నాణ్యత గల విత్తనాలను రైతులకు సబ్సిడీపై అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లియాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బేతి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల వారి కల్యాణం

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు దేవాలయాల్లో సీతారాముల వారి కల్యాణం అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. సీతా రాముల వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఎదుర్కోలు కార్యక్రమం, పట్టువస్త్రాలను ఆయా దేవాలయాల్లో అందజేశారు. హనుమాన్ వాడ శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కుక్కదూగ అశోక్, ఆకుల శివకుమార్, నాయకులు పోలా శ్రీనివాస్, కొలుపుల అమరేందర్, తంగెళ్ళపల్లి రవికుమార్, కొలుపుల వివేకానంద, కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పసుపునూరి నాగభూషణం, జిల్లా రమణ, మాస్కుంట్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో, పచ్చలకట్ట సోమేశ్వరస్వామి దేవాలయంలో బచ్చు నరేందర్, జేవీ శ్రీనివాస్ మున్సిపల్ మాజీ చైర్మెన్లు బర్రె జహంగీర్, ఎనబోయిన జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎండి అవేస్ చిస్తీ, భువనగిరి ఖిలా శ్రీ సంతోషి మాత సహిత ఆంజనేయస్వామి దేవాలయంలో పచ్చల జగన్, తాడూరి నరసింహ, చెవ్వా గణేష్, పాల్గొన్నారు.

ఘనంగా 'కృష్ణవేణి'లో విద్యార్థుల వీడ్కోలు

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం రాత్రి పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు తాము పొందిన అనుభవాలు, తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యను ముగించుకుని ఉన్నత విద్యకు వెళ్తున్న విద్యార్థుల తమ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల గౌరవాన్ని, పేరు ప్రతిష్టలు నిలబెట్టే విదంగా ఉన్నత విద్యతో శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రిన్సిపాల్ బి.యాదగిరి మాట్లాడుతూ విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా, ఉన్నతమైన కోర్సులు చదివి, పటిష్టమైన భవిష్యత్తును రూపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు.అనంతరం నృత్య ప్రదర్శనలతో అందర్ని అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ రషీద్, మురళి, ఆకాడమిక్ ఆర్గనైజర్ ఐతరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయులు నరేష్, సత్తయ్య, ప్రవీణ్, జానకి, పూనమ్, ఉమారాణి, మహాలక్ష్మి, వినోద, మానస, ఫారియా, విజయలక్ష్మి, కరుణ, మమత, సంధ్య చైతన్య, శ్రావణి, శైలజ, లావణ్య, రేణుక, శ్వేత, మాధవి, రాజేశ్వరి, సుమలత, కల్యాణి పాల్గొన్నారు.

కళారూపాలతోనే ప్రజల్లో చైతన్యం

నవతెలంగాణ-నకిరేకల్



ఎంత తీవ్రమైన సమస్యనైనా కళారూపాల ద్వారా అర్థం చేయించి ప్రజలను చైతన్య పరచవచ్చునని రచయిత, విశ్లేషకులు, హైకోర్టు అడ్వకేట్ ఎం. విప్లవకుమార్ అన్నారు. మండలంలోని ఓగోడు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పై అత్యాచారాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, అవినీతి, నకిలీ డాక్టర్లు, ఉచిత వైద్యం' పై ఎన్.ఎస్.వాలంంటీర్లు ప్రదర్శించిన లఘునాటికలపై ప్రతిస్పందిస్తూ వర్తమాన సమాజపు అపసవ్య పోకడలను శక్తివంతంగా ప్రశ్నించే యువతే ఇప్పుడు కావాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఎన్సీసీ సర్టిఫికెట్లను అందజేశారు. ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యానాధికారి ఆర్. విద్యాసాగర్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారిణి హరిత, అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, డా.శంకర్, శ్రీను, సతీష్, శివశంకర్, నర్సింహాచారి, ఉపేందర్, కార్తీక్ పాల్గొన్నారు.

ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం, యాదగిరిగుట్ట మండలం మైలార్‌గూడెం సీతారాముల కల్యాణ మహోత్సవంలో బీర్ల ఐలయ్య దంపతులు పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండి అశోక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బీర్ల అయిలయ్య అనిత దంపతులను శాలువాతో సన్మానించి, డప్పు చప్పులతో కళ్యాణ మండపం లోకి ఆహ్వానించారు. బీర్ల ఐలయ్య దంపతులు సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. బీర్ల అయిలయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పరిశ్రమ అభివృద్ధి చెంది, వ్యవసాయం పండుగలా జరిగి రైతుల ఆదాయం రెట్టింపు కావాలని అన్నారు. రైతులు యువకులు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మదర్‌డెయిరీ డైరెక్టర్ పుప్పాల నరసింహులు, గ్రామ శాఖ అధ్యక్షులు కాదూరి భానుచందర్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, ముక్కర్ల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం దేవాలయకమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి-లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి-సంధ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి-విజయ, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్-లత, డాక్టర్ రావుల మాధవరెడ్డి-వసంత దంపతులు, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్‌గుప్త, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెలరవిగౌడ్, తూర్పాటి నర్సింహా, నాయకులు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మొగుదాల రమేశ్‌గౌడ్, సుర్వి నర్సింహా, ఉప్మాగుల శ్రీను, నల్ల పర్వతాలుయాదవ్, వస్తం గంగరాములు, కాసుల వెంకటేశ్‌గౌడ్, జక్కర్తి శేఖర్, అర్చకులు పెద్ది సుధాకర్‌శర్మ, కిశోర్‌శర్మ, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడం కోసమే మల్లికార్జున స్థాపన

కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో 1990లో మల్లికార్జున ఉన్నత పాఠశాలను స్థాపించామని ఆ పాఠశాల కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్.ఎం.రెడ్డి గార్డెన్స్‌లో పాఠశాల 35వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ పాఠశాలను ప్రగతిపథంలోకి తీసుకువెళున్నామని తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో పలుమార్లు రాష్ట్ర, జిల్లా, మండలస్థాయి ర్యాంకులు సాధించినట్టు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. 2021-22 విద్యా సంవత్సరం తల్లిదండ్రులు, శ్రేయోభిలాషుల కోరిక మేరకు స్థానిక విద్యానగర్‌లో మరో బ్రాంచీని ప్రారంభించామని తెలిపారు. ప్రతి విద్యార్థికి విజ్ఞానం, క్రమశిక్షణ, ఉత్తమ బోధన అందించడమే తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, ఎంఈఓ గురువారావు, ప్రిన్సిపాళ్లు సుధీర్, లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా అరెస్టు

- ఐదుగురు నిందితులు అరెస్టు
- రూ.25 లక్షల విలువ గల 600 లీటర్ల స్పిరిట్ , 660 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠాలోని ఐదుగురు నిందితులు అరెస్ట్ చేసినట్లు ఎస్పీ శరత్ చంద్ర వార్ వెల్లడించారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.25 లక్షల విలువ గల 600 లీటర్ల స్పిరిట్ , అక్రమంగా తయారు చేసిన 660 లీటర్ల కల్తీ మద్యం స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించారు

నిందితుల వివరాలు :

ఏ-1 ఎర్రజెల్ల రమేశ్ , ఫారం, నివాసము: చండూర్ గ్రామం,మండలం, సాయి నగర్, వృత్తి: వ్యవసాయం, కోళ్ళ,ఏ 2 శ్రీనివాస్‌గౌడ్, నివాసం : బెంగుళూరు (పరారీలో ఉన్నాడు)

ఏ 3 మహమ్మద్ జానీ పాషా , చండూర్ గ్రామం, మండలం. భగత్‌సింగ్ కాలనీలో నివాసం ఉంటూ మటన్ వ్యాపారం, ఏ-4: దోమలపల్లి యాదగిరి, నివాసం: చండూర్ గ్రామం,మండలం (పరారీలో ఉన్నాడు),ఏ-5: బొమ్మరాబోయిన భార్గవ్ కనగల్ మండలం , గ్రామం : జి. యడవెల్లి, వృత్తి : వ్యవసాయం,ఏ-6: సాయం ఉపేంద్ర , నివాసం: చండూర్

వృత్తి: వ్యవసాయం, ఏ-7: జాల వెంకటేష్ , నివాసం: కస్తాల గ్రామం, చండూర్ మండలంవృత్తి: బిజినెస్, గా గుర్తించారు.

అక్రమంగా కల్తీ మద్యం తయారీ ఇలా..

.చండూర్ మండల కేంద్రానికి చెందిన మహ్మద్ జానీ పాషా అనే వ్యక్తి గతంలో హైదరాబాద్ చైతన్య పురి లో మటన్ షాపులో పనిచేసేవాడు. అదే సమయంలో అక్కడికి తుర్కయంజాల్ కి చెందిన శ్రీనివాస్ తో పరిచయం ఏర్పడి అతని దగ్గర 2016 లో రెండు సంవత్సరాలు దాకా డ్రైవర్ గా పని చేసే క్రమంలో అతని బామ్మర్ది అయినా బెంగుళూర్ కు చెందిన శ్రీనివాస్ గౌడ్ తో పరిచయం ఏర్పడి అతను కర్నాటక రాష్ట్రం నుండి ముడి సరుకు తీసుకు వచ్చి హైదరాబాద్ శివారు లో నకిలీ మద్యం తయారు చేస్తూ 2019 సంవత్సరంలో పట్టుబడి పలు కేసులు నమోదు అయ్యాయి.. గత ఆరు నెలల క్రితం కర్నాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి జానీకి ఫోన్ చేసి రానున్న ఎలక్షన్లలో మద్యం ఎక్కువ సేల్ అయితది కావున స్థానికంగా ఏదైనా అనువైన ప్రదేశం చూపిస్తే నకిలీ మద్యం తయారు చేసి ఇస్తాను అని చెప్పి నెరస్తుల వద్ద నుండి ముందస్తుగా ఒక ఐదు లక్షలు ఇస్తే 10 లక్షలు విలువ గల మద్యం తయారు చేసి ఇస్తానని చెప్పగా,జానీ పరిచయస్తుడు అయిన ఎర్రజల్ల రమేష్, చండూర్ కి చెందిన దోమలపల్లి యాదగిరి అలియాస్ మంగలి గిరిలు కలిసి ఇట్టి విషయం గురించి తెలిపి నాంపల్లి మండలం గానుగల్లిలో ఉన్న రమేశ్ (కోళ్ళ ఫారం) దగ్గర తోటలో పెడదామని నిర్ణయించుకున్నారు. జానీ , రమేష్ , యదగిరి లు కర్ణాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ తో మాట్లాడి ఈ సంవత్సరం ఫిబ్రవరి మొదటి వారంలో వారు కన్ఫర్మ్ చేసుకుని 5 డ్రమ్ముల స్పిరిట్ తీసుకువచ్చి రమేష్ తోటలో పెట్టినారు. ముగ్గురు కలిసి ఎర్రజల రమేష్ , మంగళి యాదగిరి తలా 2 లక్షలు వేసుకొని మొత్తం 6 లక్షల రూపాయలు శ్రీనివాస్ గౌడ్ కి యిచ్చినారు.కర్ణాటక చెందిన శ్రీనివాస్ గౌడ్ వచ్చి రాగానే నెరస్తులను వెంటనే ఒక 10 లీటర్ల క్వాంటిటీ కలిగిన 40 బిస్లెరి వాటర్ బాటిల్స్ తీసుకురమ్మని తెలుపగా నెల రోజుల క్రితం వారు 40 దాకా బిస్లరీ వాటర్ బాటిల్స్ తీసుకొచ్చి రెండు స్పిరిట్ డ్రమ్ములలో సదరు శ్రీనివాస్ గౌడ్ తెచ్చిన మూడు రకాల ఫ్లేవర్స్ దాదాపు ఒకటి మూడు లీటర్ల ఉన్నవి తీస్కోని వచ్చి అందులో కలిపి దాదాపు రెండు డ్రమ్ముల స్పిరిట్ ను కల్తీ మద్యంగా తయారు చేసి సుమారు 20 లీటర్ల పరిమాణం గల 40 బబుల్స్ లలో నింపి రెండు మూడు రోజులు అట్లా పులియ బెట్టి తర్వాత ఒక్కొక్క బబుల్ ని 10,000/- రూపాయలకి అమ్మమని చెప్పినాడు. అలా వీరు ముగ్గురు కలిసి మునుగోడ్ లో గల వైన్ షాప్లో పార్ట్నర్ అయిన జాల వెంకటేష్ ని కలిసి మద్యం సరఫరా చేస్తాము అంటే అతను ప్యాకింగ్ సరిగా లేదు ప్యాకింగ్ సరిగ్గా ఉంటే తీసుకుంటాను అని చెప్పినాడు, తర్వాత రమేశ్ వాళ్ల అత్తగారి ఊరు అయిన జి. యడవెల్లి గ్రామంలో రమేశ్ కి పరిచయం ఉన్న బొమ్మరబోయిన భార్గవ్ ను సంప్రదించగ అతడు 10000 రూపాయలు ఇచ్చి 20 లీటర్ల బబుల్స్ 4 తీసుకొని అతనికి తెలిసిన బెల్ట్ షాప్ నిర్వహకులని మద్యం సరఫరా చేస్తా అని అడిగితే వారు కూడా నిరాకరించారు. జానీ పాషా డ్రైవరు అయిన సాయం ఉపేంద్ర కు కూడా డబ్బులు ఇస్తామని మద్యం ని ఆటో లో చెప్పిన ప్లేస్ కి చేరవేయాలని చెప్పినారూ. ఈ విదంగా కల్తీ మద్యం తయారుచేసి ప్రజలకు సరఫరా చేసే క్రమలో వీరిని పట్టుకొని విచారింగా నేరం ఒప్పుకున్నారని చెప్పారు. ఇట్టి కల్తీ మద్యం ప్రజలకు గనుక తాగినట్లయితే ప్రజలకు ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున వీరిపై నాంపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. అదే విధంగా చండూరు మండలం దుబ్బగూడెం గ్రామంలో ఒక గుడిసెలో నెరస్తులకు సంబంధించిన 20 బబుల్స్ 400 లీటర్స్ స్వాధీన పర్చుకొని ఎక్సైజ్ చందూర్ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. నిందితులను పట్టుకోవడంలో దేవరకొంసి డ ఏ ఎస్ పి పి.మౌనిక, పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ సీ ఐ ఎ రమేష్ బాబు ఎస్ ఐ లు మహేందర్, శివ ప్రసాద్ లు నాంపల్లి సర్కిల్ సిఐ రాజు ఆద్వర్యములో నాంపల్లి ఎస్ ఐ ఎం శోభన్ బాబు , నాంపల్లి పోలీసు స్టేషన్ సిబ్బంది , ఎక్సైజ్ పోలీస్ కలిసి సంయుక్తంగా నేరస్తులను పట్టుకోవడము జరిగినది. ఇట్టి నేరస్తులను పట్టుకోవడములో ప్రతిభ కనభర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పి గారు ప్రత్యేకముగా అభినందించారు.



ఎర్రా శ్రీకాంత్ ఆకస్మిక మృతికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంతాపం

నవతెలంగాణ-నల్లగొండప్రాంతీయ ప్రతినిధి



సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా శ్రీకాంత్ (61) ఆదివారం మధ్యాహ్నం 12-00 గంటలసమయంలో మధురై (తమిళనాడు) లో ఒక ప్రయివేట్ హాస్పి టల్‌లో చికిత్స పొందుతూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. వీరి అకాల మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తీవ్రసంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని ప్రకటించారు. ఎర్రా శ్రీకాంత్‌కు భార్యముగ్గురు కుమారులు ఉన్నారు.శ్రీకాంత్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులుగానూ, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతల్లో ఉన్నారు.మధురై ప్రయివేట్ హాస్పిటల్‌లో ఉన్న శ్రీకాంత్ భౌతికకాయాన్ని ఆ పార్టీ నాయకులు జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.

పేదల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ధీరావత్ బీమానాయక్ అన్నారు.ప్రభుత్వం మేనిపెస్టో ఇచ్చిన హామీ మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్నీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని నాయకునితండా గ్రామంలో రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చందర్‌నాయక్, వీరన్న నాయక్,భంగినాయక్, పాండునాయక్,శ్రీనునాయక్, గబ్బర్ నాయక్, రాజునాయక్, నరస్‌నాయక్, జామ్లా నాయక్, యూత్ నాయకులు శ్రీకాంత్ నాయక్, నవీన్, రవి, బాలాజీ, మహిళలు, రేషన్ డీలర్ దశరథనాయక్, తండా ప్రజలు పాల్గొన్నారు.

పీఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-బీబీనగర్

పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారామ కల్యాణ మహోత్సవానికి ఆ ఫౌండేషన్ అధినేత పి . వీ శ్యాంసుందర్ రావు సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై రమేష్ ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో పొట్ట నవీన్ కుమార్, దేవరుప్పల శ్రీధర్, దేవరుప్పల పృధ్వీరాజ్, పెంచికల సత్యశివ సాయి ప్రసాద్ ,భరత్ గౌడ్, గోరకంటి శివకుమార్, వెంపటి సుదర్శన్ దీకొండ సత్యనారాయణ, పొట్ట మహేష్ ,అనిల్ కుమార్, పంజాల ప్రవీణ్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఏప్రిల్ 07, 2025 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన మాదగోని నాగయ్యగౌడ్ ఇటీవల మృతి చెందారు.ఆదివారం కొండ నాగయ్య గౌడ్ ట్రస్టు చైర్మెన్ కొండ శ్రీనుగౌడ్ సహకారంతో రూ.5 వేల ఆర్థికసాయాన్ని నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కొండ జానయ్యగౌడ్ మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కమిటీ సభ్యులు కొండ యాదగిరిగౌడ్, కొండ శ్రీనుగౌడ్, మాదగోని వెంకన్నగౌడ్, వార్డుకు చెందిన కొండ పెదవీరయ్యగౌడ్, సమ్మెటతిరుపతమ్మ, కొండయాదమ్మ, చౌగోని ధనమ్మ పాల్గొన్నారు.

ఉభయ రాష్ట్రాల ఉత్తమ మోటివేటర్ సుదర్శన్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉత్తమ మోటివేషనల్ ట్రేనర్ గా అవార్డు పొందిన భువనగిరికి చెందిన ఎల్ఐసీ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కర్నాల సుదర్శన్ ను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సింగన్నగూడెంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు రాసాల సాయికుమార్‌యాదవ్,రమేష్, సంపత్, నరేష్ , వెంకటేష్, ముఖేష్, శ్రీకాంత్, నవీన్, సంతోష్ పాల్గొన్నారు.

వరి కోతలు ప్రారంభం..

ఏర్పాటు కాని కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



సాగర్ ఆయకట్టు పరిధిలో రబీ సీజన్లో సాగునీటి కొరత లేకపోవడం వల్ల రెండో పంట కూడా రైతులు పెద్ద ఎత్తున సాగు చేశారు. ధాన్యానికి రేటు ఎక్కువగా వస్తుందని ఆలోచనతో రెండో పంటలు కూడా హెచ్ఎంటి చింట్లు వంటి సన్న రకాలను ఎక్కువ మంది రైతులు పండించారు. వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నప్పటికీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే ప్రభుత్వం తెలియజేసిన నిబంధన ప్రకారం ధాన్యం తీసుకువెళ్లి మద్దతు ధర పొందే అవకాశం ఉంటుందని పలువురు రైతులు తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఆయకట్టు పరిధిలో సగానికి పైగా వరి కోతలు పూర్తయ్యాయని ధాన్యం ఎండబెట్టి నిలువ చేసుకునే అవకాశం లేక రైతులు ధాన్యం కోనగోలు దళారులు మిల్లర్లు అడిగిన రేటుకే దాన్యం అమ్ముకోవలసిన దుస్థితి వచ్చింది తేమ తాలు మచ్చ పచ్చ గింజ ఉందనే సాకుతో మిల్లర్లు రేట్లు తగ్గిస్తున్నారని రైతులు తెలియజేస్తున్నారు గత వారం రోజుల క్రితం క్వింటాలుకు రూ.2400 నుండి రూ.2450 పెట్టిన కొనుగోలుదారులు పది రోజులకే నేడు ధర తగ్గించి రూ.2,100 నుండి 2,200 వరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని దీనివల్ల రైతులకు తీవ్రంగా నష్టం వచ్చే అవకాశం ఉంది. రైతుల నుండి ధాన్యం కొనుగోలు పూర్తి అయిన తర్వాత కొనుగోలు రేట్లు పెంచుతున్నారు. ఈ విషయం మండలంలో ఉన్న తహసిల్దారులకు ఆర్డీవోలకు తెలియజేసినప్పటికీ ఫలితమేమి ఉండటం లేదంటున్నారు. రెవెన్యూ అధికారులు మొద్దు నిద్ర వీడి రైతులకు జరుగుతున్న నష్టాన్ని తెలుసుకొనివెంటనే స్పందించాలి. జిల్లాలో ఆయా ప్రాంతాలలో ఉన్న రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి న్యాయమైన ధర నిర్ణయించి రైతులకు నష్టం వాటిల్లే విధంగా కాకుండా న్యాయం జరిగే విధంగా ధర నిర్ణయించి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూడాలని ధాన్యం కొనుగోలు విషయంలో ఒక అధికారాన్ని నియమించి ప్రతిరోజు పరిశీలన చేసే విధంగా చూడాలని రైతులంటున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరబడటం రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని దాన్యం తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని పలు రైతు సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా జరుగుతుంది అత్యధిక ధాన్యం రైతులు అమ్ముకున్న తదుపరి ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేయుట వలన ఎక్కువ మంది రైతులకు లాభం చేయకూడదు. వరి కోతలు ప్రారంభం కాగానే ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే రైతులకు నష్టం జరగదు.

రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు: మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి



రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యం వల్ల రైతులు ధాన్యానికి గిట్టుబాటు ధర పొందలేకపోతున్నారు ప్రభుత్వం వద్ద ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఒక ప్రణాళిక అంటూ లేకపోవడం సకాలంలో ధాన్యం కొనుగోలు విషయమై అధికారులకు సూచనలు చేయకపోవడం ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు నష్టపోతున్నారు.

ధరలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు: సారెడ్డి ప్రతాపరెడ్డి, రైతు-ఎర్రగట్టు



ప్రతి సంవత్సరం ధాన్యం రైతుల చేతికి వచ్చినప్పుడు ధర తగ్గించడం రైతుల వద్ద నుండి ధాన్యం వెళ్లిపోయిన తర్వాత ధర పెంచడం ఆనవాయితీగా మారింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే ఈ విధంగా జరుగుతుంది. అధికారులు స్పందించి వెంటనే రైతులకు మద్దతు ధర అందాల విధంగా చర్యలు తీసుకోవాలి.

రైతులు నష్టపోకుండా చూడాలి: వెంకట్ రెడ్డి, రైతు-అమర్‌నగర్



వారం రోజుల క్రితం 2400 వరకు రేటు పెట్టిన ధాన్యం కొనుగోలుదారులు నేడు 2100 నుండి 2150 వరకు రేట్లు అడుగుతున్నారని దీనివలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలియజేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి రైతులకు నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూడాలన్నారు.

వెంటనే ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి: బెల్లంకొండ అమర్ (రైతు)



ప్రభుత్వం సకాలంలో ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని రైతులు అమ్మకాలు పూర్తయిన తర్వాత ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ రైతులకు ఎటువంటి ప్రయోజనం ఉండదు. వెంటనే ఐకెపి కేంద్రాల ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి.

బొల్లెపల్లికుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీగా అనాజీపురం గ్రామ వాస్తవ్యులు, మాజీ సర్పంచ్ డాక్టర్ బొల్లేపల్లికుమార్ గెలుపొందిన సందర్భంగా గ్రామంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉత్కంఠంగా జరిగిన ఈ ఎన్నికల్లో కుమార్ అఖండ విజయం సాధించారన్నారు.రానున్న రోజుల్లో కూడా పేదవారందరికీ కుమార్ చాలా ఉపయోగపడాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, అనాజీపురం మాజీ సర్పంచ్ అందే సత్యనారాయణ, ఏదునూరి ప్రేమలత మల్లేశం, మాజీ ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేశం, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల మురళి, బొల్లేపల్లి అశోక్, పాలసంఘం చైర్మెన్ కొక్కల లక్ష్మమ్మ, మామిడాల శ్రీనివాస్, పిట్టల వెంకటేశం, గంగనబోయిన పాండు, కడారి కృష్ణ, నీలం రాములు, గంగనబోయిన బాలనర్సింహ, మొగిలిపాకసుధాకర్, ఆకులభిక్షపతి, బొల్లెపల్లిమాణిక్యం, మొహమ్మద్‌రఫిక్, బొల్లెపల్లి వెంకటస్వామి, జూపల్లిసత్తయ్య,గంగనబోయినబాలకృష్ణ, షాబుద్దీన్,ఎదునూరి రామచందర్,నానాపురం నాగయ్య, కడారి పోషాలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ నుంచి సంగెం వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని నిరసన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ చిన్నకొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ నుంచి సంగెం వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా సంఘా ల నాయకులు బోదాసు నరేష్,తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడారు.చౌటుప్పల్ డివిజన్ కేంద్రం నుంచి నుంచి నిత్యం జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్లే రహదారి గుంతల మయంగా,నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు.రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు ఇరువైపులా గుంతలు తీసి వదిలేసిన పరిస్థితి ఉందని దుయ్యబెట్టారు.తక్షణమే చౌటుప్పల్ నుంచి భువనగిరికి వెళ్లే రహదారిని డబుల్ రోడ్డుగా నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గండని లక్ష్మీపతి,నరేష్, ఎస్ఎఫ్ఐ గ్రామ శాఖ కార్యదర్శి చింతల మణికంఠ,నాయకులు మేకల అభి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ నూతన కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రుణం పొంది జీవితంలో ఉత్తమ జీవితాన్ని అనుభవించేందుకు అలయాన్స్ ఫౌండేషన్ ఒక వరం లాంటిదని అలయన్స్ గ్రూప్స్ సీఈఓ అల్లు కృష్ణారెడ్డి, ఎన్ఎల్ఎం తెలంగాణ స్టేట్ వైస్‌ప్రెసిడెంట్ కె రాములు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నల్గొండ చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన అలయాన్స్ ఫౌండేషన్ నూతన జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అనేక మంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, తమ ఫౌండేషన్ కొనసాగుతున్నదన్నారు.కేంద్రం ప్రవేశ పెట్టిన అనేక ఉపాధికల్పనా పథకాల పట్ల స్పష్టమైన అవగాహనతో అలయన్స్ ఫౌండేషన్ సాగుతుందన్నారు.ఔత్సాహిక యువత తమను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి డీఎస్ఓ ఉపాసి నరేష్,మండల ఎంఎస్ఓ లు, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుటకు ఔత్సాహికులు పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రతి క్రీడాకారులు, యువకులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు గంగుల వెంకట రాజారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని భువనగిరి రోడ్డులో క్రికెట్ గ్రౌండ్‌లో పట్టణ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను గంగుల వెంకటరాజారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకునేలా తల్లిదండ్రులు చూడాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు.ప్రతి ఒక్కరు డ్రగ్స్‌కు దూరం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జింకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్,గుత్తా నర్సింహారెడ్డి, మొహమ్మద్ రెహాన్, జెల్లవెంకటేష్, రామిణి రమేష్, ఎండి.అక్రమ్, మొహమ్మద్ జమీరోద్దీన్, గరిక సత్యనారాయణ, కోటసుధాకర్, కొమ్ముశేఖర్, మోట రమేష్, శ్రీకాంత్, మీర్జా ఇనాయత్ బేగ్, శంకర్, సాయి కృష్ణ, మజీద్‌బేగ్, వెంకటేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

నవతెలంగాణ-ఆలేరుటౌను



పాఠశాలలు కళాశాలలు మూతపడకుండా ఉండాలంటే, విద్యార్థులు ప్రవేటు పాఠశాలలకు కళాశాలలకు వెళ్లకుండా, ప్రభుత్వ పాఠశాలలకు కళాశాలలకు వెళ్లాలని, ప్రయివేట్ పాఠశాలలో వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ జాతీయ సేవాపథకం ముగింపు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుకోవడం ద్వారానే దేనినైనా సాధించగలరని తెలిపారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ,మంచి సత్ప్రవర్తన తోటి ఉండాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ రవీందర్, మాజీ సర్పంచ్ శంకరయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దశరథ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ముత్యాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యం కోసం జేవీవీ కృషి అభినందనీయం

నవతెలంగాణ-నకిరేకల్

అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల నుంచి ప్రజలను రక్షించాలని తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నకిరేకల్ పట్టణకేంద్రంలో జేవీవీ ఏర్పాటుచేసిన వేసవిశిబిరాన్ని ఆర్డీవో సందర్శించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ వేసవిలో వేసవి జాగ్రత్తల గురించి ప్రజలను చైతన్యం చేస్తున్న జేవీవీ కృషిని ఆర్డీఓ అభినందించారు. కార్యక్రమంలో జేవీవీ ప్రతినిధులు నన్నూరి వెంకటరమణారెడ్డి, గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, కనుకుంట్ల విద్యాసాగర్, వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ చేతరాజు రవి కిరణ్, గంగాధరి భద్రయ్య, కోకిల, వంటేపాక నగేష్ , కనుకుంట్ల సుధీర్‌రెడ్డి, చల్లోజు శ్రీనివాస్, బుడిగే సుధాకర్, విజయలక్ష్మి సంధ్య, ఇంద్రసేనారెడ్డి, పల్స వెంకటేశ్వర్లు, బికుమళ్ళ శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, విధుల, విశాల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 8న గొర్రెల మేకల పెంపకందారుల సంఘం సమావేశం

నవతెలంగాణ-భువనగిరిటౌన్

గొర్రెల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న ఎన్నికల హామీలు,ప్రభుత్వాల వైఖరి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం గుండాలలో జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు తెలిపారు.ఆదివారం గుండాలలో విలేకరులతో మాట్లడుతూ మండలంలో సుమారు 830 యూనిట్ల గొర్రెలు రావల్సి ఉందన్నారు.రెండు సంవత్సరాలుగా జీవాలకు నట్టల మందులు తాపడం లేదని,సొసైటీలకు ఎనిమిది సంవత్సరాలుగా ఎన్నికలు జరపడం లేదని,వీధి కుక్కల దాడులు,ప్రమాదాలు,ప్రకృతి వైపరీత్యాల వల్ల గొర్రెలు చనిపోయి గొల్ల,కురుమలు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నవని,ఈ నేపథ్యంలో నిర్వహించే సమావేశంలో గొర్రెల,మేకల పెంపకందారుల సమస్యలైన మేత, నీరు, వైద్యం, రుణాలు, గొర్రెల భీమా పథకం,గొర్రెల కాపరులకు పింఛన్లు, ఎక్స్‌గ్రేషియాతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం చర్చ జరుగుతుందన్నారు. కావున మన సామాజికవర్గ మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, వృత్తిదారులు సకాలంలో తప్పక హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రాములోరికి మజీద్‌లో ప్రసాదాలు వండిన ముస్లీం సోదరులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో గల మజీద్‌లో ముస్లీం సోదరులు ప్రసాదాలు తయారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తమ ఆచారాలతో పాటూ ఇతర మతాలను గౌరవించే గొప్ప సాంప్రదాయం మన దేశంలోనే సాధ్యమన్నారు. మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వంగా శ్రీరామనవమికి ప్రసాదాలు తయారు చేస్తున్న ముస్లీం సోదరులను ఆయన అభినందించారు. స్నేహపూర్వక సంబంధాలను అందరు అలవరించుకోవాలని, అన్నదమ్ముల్లా కలిసి మెలసి ఉండాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడలో బహుజన ఉపాధ్యాయ బృందం వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల విద్యాధికారి బాలాజీ నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుగులోతు గోపి, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్, టిజియూఎస్ జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్ ,సి.పి.యస్ జిల్లా అధ్యక్షులు యాకోబ్ , సీనియర్ నాయకులు పసుల కాశీ యాదవ్, చాపల శ్రీనివాస్,మాలి సైదులు, పులిజాల విష్ణుకుమార్, అంబటి శ్రీనివాస్, మెండే వెంకట్, అంబటి వీరనారాయణ, అక్కి శ్రీనివాస్,సీతారాం నాయక్, భగవాన్ నాయక్, స్కైలాబ్ నాయక్, సైదానాయక్, పంతులు నాయక్, నాగరాజు, డి వెంకటేశ్వర్లు యాదవ్, దయాకర్, కపూర పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలి

- ఘనంగా సీతారాముల కల్యాణం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



రాష్ట్రంలో సకాలంలో వర్షాలు పడి వ్యవసాయం, పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం, యాదగిరిగుట్ట మండలం సైదాపురం సీతారాముల కల్యాణమహోత్సవంలో బీర్ల ఐలయ్య దంపతులు పాల్గొన్నారు. గ్రామస్తులు బీర్ల అయిలయ్య అనిత దంపతులను శాలువాతో సన్మానించి, డప్పు చప్పులతో కళ్యాణ మండపం లోకి ఆహ్వానించారు. బీర్ల ఐలయ్య దంపతులు సీతారాముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. బీర్ల అయిలయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పరిశ్రమ అభివృద్ధి చెంది, వ్యవసాయం పండుగలా జరిగి రైతుల ఆదాయం రెట్టింపు కావాలన్నారు.రైతులు యువకులు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దుంబాల సురేఖ వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, ముక్కర్ల మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ధర్మేందర్‌రెడ్డి తల్లి మృతి

- ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి


నవతెలంగాణ-భువనగిరిటౌన్



వలిగొండ మండలం దాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి తల్లి(పెద్ద) నేవూరి పిచ్చమ్మ, శనివారం మృతి చెందింది.కాగా మృతదేహంపై మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి,మాజీ రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మెన్,బీఆర్ఎస్ భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలు పూలమాలలేసి నివాళులర్పించారు.పిచ్చమ్మ కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను అడ్డగూడూరు మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్ మదర్ డెయిరీ, డైరెక్టర్, మాజీ ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనరసింహారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ బిఆర్ ఎస్ నాయకులు మద్రి అనిల్, దాసరి తిరుమలేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు బండా స్వరూప, దాచారం గ్రామ మాజీ సర్పంచ్ అందెం రాజిరెడ్డి, నాయకులు బొనుగ నరేందర్ రెడ్డి, పాటిమట్లా గ్రామ మాజీ సర్పంచి దండేబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-బొమ్మలరామారం



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్యాల విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం వివేరా హోటల్‌లో తోటి విద్యార్థులతో ఘనంగా జరుపుకున్నారు. 1998బి1999 పదవ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాటి అధ్యాపకులకు ఆహ్వానించారు.బాల్యపు చిలిపి చేష్టలు, మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. కుటుంబ సభ్యులను ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు.ఇలాంటి స్నేహ బంధం కలకాలం కొనసాగాలని కోరుకున్నారు.రెండున్నర దశాబ్దాల క్రితం విద్యావ్యవస్థలో ఉన్న పరిస్థితులు నేటి పరిస్థితులు పోల్చుతూ ఉపాధ్యాయులు సందేశం అందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఏళ్ల క్రితం చదివిన వారంతా ఇప్పుడు సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, యాదిరెడ్డి, భిక్షపతి, నానుదేవ్,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

14 నుండి 20 వరకు డీవైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

- డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేశ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 14 నుండి 20 వరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి వద్దు... మన ఆరోగ్యం ముద్దు, ఆన్‌లైన్ బెట్టింగులు వద్దు..మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేష్ అన్నారు. ఆదివారం హనుమాపురం గ్రామంలో సైకిల్‌యాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేసి, మాట్లాడారు. హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యథేచ్ఛగా డ్రగ్స్, గంజాయి,ఆన్‌లైన్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 ఏండ్ల లోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు యువత ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దినదిన గండం గా గడుపుతూ ఇలాంటి డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వాలు మారుతున్నా..పాలకులు మారుతునాన యువత పరిస్థితి లేదన్నారు. జిల్లాలో రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వాల నుండి దీర్ఘకాలిక నివారణ చర్యలు చేపట్టడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, నగష్, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు 9 శాత రిజర్వేషన్ కల్పించడం హర్షణీయం: ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేతెపల్లి

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.ఆదివారం మండలంలోని ఇనుపాముల గ్రామ స్టేజ్ దగ్గర మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు గుర్రం కోటేశ్ ఆధ్వర్యంలో మాదిగలకు 9శాతం రిజర్వేషన్ కల్పించిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు జరుపుతన్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు ముఖ్యమంత్రి ఎనమల రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో స్వీట్లు పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండపాలెం మాజీ సర్పంచ్ వంగూరి రాము, నకిరేకంటి వెంకట్‌రత్నం, దేవరకొండ నరేష్‌మాదిగ, విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్,వంగూరి నర్సింహా, నకిరేకంటి సందీప్, వంగూరి అశోక్,శశాంక్, వెంకటేశ్, మోజెస్‌అనిల్ పాల్గొన్నారు.

అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైతులు పండించిన అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పలు రైస్ మిల్లులను సందర్శించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఓ రైస్ మిల్లు వద్ద ధాన్యం కొనుగోలుకు నిరాకరించడంతో మిల్లు యజమానితో మాట్లాడి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో ఆయకట్టులో రైతులు అత్యధికంగా సన్న రకం దాన్యాన్ని పండించారని ధాన్యం కొనుగోలు చేయడంలో మిల్లర్లు సాకులు చూపి నిరాకరిస్తున్నారని ఆరోపించారు. మిల్లుల వద్దకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు తప్పనిసరిగా కొనుగోలు చేయాలని అధికారులు ఆదేశించినా మిల్లర్లు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ధాన్యం పచ్చిగా ఉన్న పచ్చ గింజలు ఉన్న, డ్రై ఉన్న కొనుగోలు చేయడం లేదని దీనివల్ల రైతులు బిల్లుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హెచ్ఎంటి రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని దీనివల్ల ఆ పంట సాగు చేసిన రైతులు దాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అంతేకాకుండా ధాన్యం మద్దతు ధర కు 200 రూపాయలకు తగ్గించి ధర వేస్తున్నారని, వేయింగ్ కాంటాల వద్ద మోసం చేస్తున్నారని ఆరోపించారు. మిల్లుల వద్దకు వచ్చిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా నాయకులు పాధూరి గోవర్ధన ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-గుడిపల్లి

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ లక్ష్యమని, క్షేత్ర స్థాయిలో ప్రతి నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం క్రమ పద్ధతిలో అమలు చేస్తుందని, సంక్షేమ పథకాల లబ్ధి కోసం దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.దళిత వాడాలో మహిళతో కలిసి సహా పంక్తి భోజనం చేశాడు. అనంతరం శ్రీ రామ నవమి పర్వదినం పురస్కరించుకుని రామాలయంలో జరిగిన జానకిరాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప రెడ్డి,తేరా సత్యనారాయణ రెడ్డి, ఉమ్మడి మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి,ఎంపీడీఓ పద్మ, డిప్యూటీ తహసీల్దార్ విజయ, పంచాయతీ కార్యదర్శి నవీన్,మాజీ సర్పంచ్ శీలం శేఖర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుచాట్ల రుక్మారెడ్డి, యువనేత ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, జానపాటి రామలింగం, జానపాటి వెంకయ్య, సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.